KANCHARLA
# మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
## కోనసీమ
రాజమహేంద్రవరం | కాకినాడ | కోనసీమ
అమలాపురం | తణుకు | ఏలూరు | భీమవరం
శుక్రవారం 29 మే 2026 పేజీలు 16




### జేఎన్‌టీయూకేలో ఎన్‌సీసీ క్యాడెట్లకు
# పోక్సో చట్టం

**మహిళల భద్రతపై కాకినాడ పోలీసుల అవగాహన సదస్సు**

**కాకినాడ (మనసులో మాట) మే 28**

కాకినాడ జిల్లా ఇంచార్జి ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు, మహిళల భద్రత పై సమాజంలో విస్తృత స్థాయి లో అవగాహన కల్పించే లక్ష్యంతో గురువారం కాకినాడ జేఎన్టీయూ, అల్యూమ్ని ఆడిటోరియం లో ఎన్‌సీసీ క్యాడెట్లకు పోక్సో చట్టం ..మిగతా 2లో

### గోదావరి నదిని కలుషితం చేస్తే
# సహించేది లేదు

- ఏపీ పేపర్ మిల్లు యాజమాన్యం వ్యవహార తీరుపై మంత్రి దుర్గేష్ ఫైర్
- త్వరలోనే గోదావరి నదిపై సమగ్ర 'పొల్యూషన్ ఆడిట్'...
- పర్యావరణ ప్రమాణాలు ఉల్లంఘిస్తే ఎంతటి పరిశ్రమనైనా ఉపేక్షించం
- ఇకపై మురుగు నీరు నదిలోకి వస్తే... యజమానులు నేరుగా జైలుకే
- గోదావరిలోకి రసాయనాలు వదిలితే... పరిశ్రమలకు తాళాలు ఖాయం
- బెదిరింపులకు లొంగేది లేదు... గోదావరిని ముంచే వారిని వదిలేది లేదు..
- 'ఆంధ్రా పేపర్ మిల్లు' యాజమాన్యానికి మంత్రి కందుల దుర్గేష్ హెచ్చరిక



**-రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 28:**

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రెండు రోజుల రాజమహేంద్రవరం పర్యటన అత్యంత విజయవంతమైందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. రాజమహేంద్రవరం రూరల్ హుకుంపేట కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. డిప్యూటీ సీఎం పర్యటనతో అధికార, స్థానిక యంత్రాంగం ఒక్క సారిగా ..మిగతా 2లో



### జపాన్ లో జరిగే ఆసియా బాడ్మింటన్‌కు
# దుర్గా ఈషా

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 28:**

జపాన్‌లో నిర్వహించే ఆసియా బ్యాడ్మింటన్ పోటీలకు రాజమహేంద్రవరానికి చెందిన కండ్రపు దుర్గా ఈశా ఎంపికైంది. ఈ నెల 21 నుంచి 24 వరకూ గౌహతిలో నిర్వహించిన సెలక్షన్లో దుర్గా ఈసా అద్భుతమైన ప్రతిభ కనబరిచి జూనియర్ ఏసియన్ పోటీలకు ఎంపికవ్వడం జిల్లాకు గర్వకారణం. తొలి సారిగా ఆసియా బ్యాడ్మింటన్ పోటీలకు జిల్లా నుంచి ఎంపికైన మహిళగా దుర్గా ఈశా చరిత్ర సృష్టించిందని పలువురు క్రీడాకారులు కొనియాడారు. గత ఏడాది డచ్, ఇంగ్లాండు, శ్రీలంక తదితర దేశాల్లో నిర్వహించిన బ్యాడ్మింటన్ పోటీల్లోనూ దుర్గ ఈషా పలు పథకాలు సాధించి సత్తా చాటింది.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి



5



### ముందస్తుగా ఇంటింటికి వెళ్లి
# ఓటర్లను సరిచూసుకోవాలి

- వైసీపీ సానుభూతిపరుల ఓట్లు సక్రమంగా ఉండేలా చూడాలి
- అక్టోబరులో కార్పొరేషన్ ఎన్నికలకు సమాయత్తంగా ఉండాలి
- బిఎల్ఎల్ లకు 'సర్' అవగాహనా సదస్సులో మాజీ ఎంపీ భరత్

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 28:**

'సర్' ప్రక్రియ చేపడుతున్న నేపథ్యంలో వైసీపీ తరపున బూత్ లెవెల్ ఏజెంట్ (బీఎల్ఏ) లు ముందుగానే ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ..మిగతా 2లో

### ఆడబిడ్డ కన్నీరు తుడిచిన
## మంత్రి కందుల దుర్గేష్



5

- భూదౌర్జన్యకారులపై కఠిన చర్యలకు ఆదేశం, బాధితురాలికి అండగా ప్రభుత్వం ఉంటుందని భరోసా
- పేదల భూములను ఆక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు: మంత్రి కందుల దుర్గేష్

# జేఎన్‌టీయూకేలో ఎన్‌సీసీ క్యాడెట్లకు పోక్సో చట్టం

(మొదటిపేజీ తరువాయి)

మహిళల భద్రత పై ప్రత్యేక అవగాహన సదస్సు కాకినాడ పోలీస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై అనూష, సర్పవరం ఎస్సై ఎన్. లక్ష్మణ స్వామి పాల్గొని క్యాడెట్లకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ సమాజంలో మహిళలు, బాలికల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, చిన్న పిల్లలపై జరిగే లైంగిక వేధింపుల నిరోధక చట్టం (పోక్సో) గురించిన నిబంధనలను, మహిళల భద్రతకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ రక్షణ మార్గాలను క్యాడెట్లకు వివరించారు. సమాజంలో క్రమ శిక్షణకు మారుపేరైన ఎన్‌సీసీ క్యాడెట్లు మహిళల రక్షణలో, నూతన చట్టాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు.

మహిళలపై వేధింపులు, బాల్య వివాహాలు లేదా పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు గమనించినా భయం లేకుండా స్థానిక పోలీసులకు లేదా అత్యవసర సహాయక నంబర్ 112 కు సమాచారం అందించాలని స్పష్టం చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడుతాయని తెలిపారు. మహిళలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పోలీసు అధికారులు పిలుపు నిచ్చారు. శక్తి యాప్ ఉపయోగాలు తెలియజేసి అందరి మొబైల్స్ లో శక్తి యాప్ ఇన్స్టాల్ చేసుకుని, అత్యవసర సమయం లో పోలీసుల సహాయం కొరకు శక్తి యాప్ వినియోగించాలని విజ్ఞప్తి చేసారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీ సీ గ్రూప్ కెప్టెన్ పి ప్రవీణ్ బాబు, శక్తి టీమ్ పోలీసులు, సుమారు 200 మంది ఎన్ సీ సీ క్యాడెట్లు హాజరయ్యారు.

# ముందస్తుగా ఇంటింటికి వెళ్లి ఓటర్లను సరిచూసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ఓటర్లను సరిచూసుకోవాలని మాజీ ఎంపీ, వైఎస్ఆర్ సీపీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ సూచించారు. సెప్టెంబరు 22వ తేదీ నాటికి 'సర్' ప్రక్రియ పూర్తయ్యి కొత్త ఓటర్ల జాబితా సిద్ధం అవుతుందని, అందుచేత ఆ తర్వాత అంటే అక్టోబరులో కార్పొరేషన్ ఎన్నికలు ఉంటాయన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ లోని వైఎస్ఆర్ సీపీ రాజమండ్రి సిటీ కార్యాలయంలో గురువారం బీఎల్ఏల 'సర్' అవగాహనా సదస్సు నిర్వహించారు. బూత్ స్థాయిలో ఓటర్ల జాబితా పరిశీలన, పార్టీ సంస్థాగత బలోపేతం, సర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించడం కోసం ఉద్దేశించిన ఈ సదస్సులో భరత్ మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో మన పార్టీ తరపున పోటీ చేసే కార్పొరేటర్ అభ్యర్థులు విజయం సాధించేలా ఓటర్ల లిస్టులో మన పార్టీ సానుభూతిపరుల ఓట్లు సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ముందస్తుగా వార్డుల్లో మనం సరిచూసుకుని, ఆ తర్వాత బూత్ లెవెల్ ఆఫీసర్లతో కలసి వెళ్లాలని, అభ్యంతరాలను కూడా సరిగ్గా చూడాలని భరత్ సూచించారు. కూటమి తరపున మూడు పార్టీల నుంచి ఒక్కొక్కరు చొప్పున ముగ్గురేసి బీఎల్ఏలు ఉంటారని, అందుకే జాగ్రత్తగా మనం వ్యవహరించాలని ఆయన అన్నారు. ఈ సదస్సులో టాస్క్ ఫోర్స్ ప్రతినిధులు వాసంశెట్టి పరమేశ్వరరావు, గుల్ల ఏడుకొండలు అవగాహన కల్పించారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశారావు, రుడా మాజీ చైర్మన్ మేడపాటి షర్మిలారెడ్డి, వైసీపీ స్టేట్ సెక్రటరీ వాసంశెట్టి గంగాధరరావు, జిల్లా బూత్ కమిటీల అధ్యక్షుడు గుర్రాల లక్ష్మణ్, సిటీ బూత్ అధ్యక్షుడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నదిని కలుషితం చేస్తే సహించేది లేదు

(మొదటిపేజీ తరువాయి)

అలెర్ట్ అవ్వడమే కాకుండా, అందరిలో ఒక సరికొత్త స్ఫూర్తి, జవాబుదారీతనం వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే 2027 గోదావరి పుష్కరాలను ఎంత సమర్థవంతంగా నిర్వహించాలనే అంశంపై పూర్తి స్పష్టత, ఒక ఖచ్చితమైన రోడ్డు మ్యాప్ సిద్ధమైందని, కాలుష్య రహితంగా పుష్కరాలను నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

**ట్రోలర్లకు ఘాటు సమాధానం-నాయకుడి అడుగు జాడల్లో నడుస్తాం..**

ప్రజల ఆరోగ్యం, గోదావరి పవిత్రత విషయంలో కూటమి ప్రభుత్వానికి అత్యంత బాధ్యత ఉందని మంత్రి దుర్గేష్ అన్నారు. ఆ బాధ్యతతోనే డిప్యూటీ సీఎం కొన్ని కీలక సూచనలు చేశారు. నాయకుడి ఆలోచనకు తగ్గట్టుగా, శాఖా మంత్రిగా ఆ సూచనలను క్షేత్ర స్థాయిలో అమలు చేసే బాధ్యత నాది. మా మధ్య ఉన్నది ప్రజా సంక్షేమ సంకల్పం మాత్రమే... రాజకీయ కాలుష్యం కాదు!" అని ట్రోలర్స్ కు మంత్రి కందుల దుర్గేష్ ఘాటుగా సమాధానమిచ్చారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమ నాయకుడని, ఆయన సలహాలు, సూచనలను తానే కాకుండా స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర రాజకీయ నాయకత్వం సమర్థవంతంగా పాటిస్తామని, అది తమ బాధ్యతని అన్నారు.

**గోదావరి కాలుష్యంపై 'స్పెషల్ టాస్క్ ఫోర్స్' ఏర్పాటు.. జీవో జారీ..**

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలో భాగంగా నల్లాఛానల్ నుండి గోదావరిలోకి డిశ్చార్జ్ అవుతున్న నీరును, కలుషితం అవుతున్న విధానాన్ని స్వయంగా పరిశీలించారని మంత్రి తెలిపారు. నిన్న ఆయన కాలుష్యాన్ని చూసి తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారని, ఈ క్రమంలో గట్టిగా పని చేయాలని తన, పర బేధం లేకుండా అందులో భాగస్వామ్యులైన వారికి సూచిస్తూ తనకు ఆదేశాలు జారీ చేశారని, ఆ ఆదేశాలను శిరోధార్యంగా పాటిస్తామని చెప్పారు.ఈ క్రమంలో గోదావరి కాలుష్య నివారణకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (పీసీబీ) ను నోడల్ ఏజెన్సీగా చేస్తూ, వివిధ శాఖల అధికారులతో కూడిన 'స్పెషల్ టాస్క్ ఫోర్స్'ను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. ఈ ఉదయమే ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే పేరుతో సంబంధిత జీవో కూడా విడుదలయిందని, కూటమి ప్రభుత్వంలో మాటలానే యాక్షన్ కూడా అంతే స్పీడ్ గా ఉంటుందని తెలిపారు. నదిని కలుషితం చేస్తున్న కారకాలను గుర్తించేందుకు త్వరలోనే సమగ్రమైన 'పొల్యూషన్ ఆడిట్' నిర్వహిస్తామని, ఇది నిరంతర ప్రక్రియగా ప్రతిసారి జరుగుతుందని స్పష్టం చేశారు.

**పరిశ్రమల యజమానులకు మాస్ వార్నింగ్... రూ.13 కోట్ల బకాయిలపై ఆగ్రహం..**

స్థానిక వనరులు, సంపదను వినియోగించుకుని ధనార్జన చేస్తున్న కంపెనీలకు మంత్రి దుర్గేష్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. "ప్రజా రక్షణ, పర్యావరణ ప్రమాణాలను ఉల్లంఘిస్తే ఎంతటి పరిశ్రమనైనా ఉపేక్షించేది లేదు. ముఖ్యంగా 'ఆంధ్రా పేపర్ మిల్లు' వ్యర్థాల తీవ్రతపై ఇప్పటికే పలు దఫాలు చర్చించాం. ఎఫ్ లెంట్ ట్రీట్ మెంట్ చేసే గోదావరిలోకి నీళ్లు వదులుతున్నామని మాకు దొంగ మాటలు చెబుతున్నారు. నిన్న స్వయంగా డిప్యూటీ సీఎం, మేము కళ్లారా చూసి నీటి గాఢతను చెక్ చేస్తే పీహెచ్ విలువ 7 కంటే ఎక్కువగానే ఉంది. మీరెంత బాధ్యతారాహిత్యంగా ఉన్నారో నిన్నటి ఘటన చూస్తే స్పష్టమవుతోంది. ఓ వైపు లాభాలు పొందుతూ కార్మికులకు కనీసం వేతనాలు ఇవ్వరు" అని కడియం పేపర్ మిల్లు యాజమాన్యంపై మంత్రి ఫైర్ అయ్యారు. కాలుష్య వ్యర్థాలను పరిశ్రమలు వదులుతుంటే వాటర్ వర్క్స్ ద్వారా ప్రజలు ఆ త్రాగునీటిని తీసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని, దీనిని తీవ్రమైన అంశంగా పరిగణిస్తున్నామని అన్నారు. పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, ఉద్యోగాల కల్పన, రాయితీలు అందిస్తున్నప్పటికీ వారికి కేవలం ధనార్జనే ముఖ్యమైతే చూస్తూ ఊరుకోమన్నారు. మున్సిపాలిటీకి ఆంధ్రా పేపర్ మిల్లు కట్టాల్సిన రూ. 13 కోట్ల బకాయిలను నేటికీ కట్టలేదని, పలుమార్లు హెచ్చరించినా వారి నుండి సమాధానం లేదని, ఇకపై ఉపేక్షించే ప్రసక్తి లేదని, నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు ఉంటాయని మాస్ వార్నింగ్ ఇచ్చారు. ధనార్జన చూసుకున్నప్పటికీ, కార్మికుల సంక్షేమం చూసుకున్నప్పటికీ ప్రజల ప్రాణాలతో పరిశ్రమలు చెలగాటమాడొద్దన్నారు. పరిశ్రమలు గానీ, ఇతరులు గానీ మురుగును నేరుగా నదిలోకి వదిలితే ఇకపై బెదిరింపులకు తలొగ్గే ప్రసక్తే లేదు, చట్టప్రకారం నేరుగా జైలుకు పంపే తీవ్రమైన చర్యలు ఉంటాయన్నారు.

**రూ. 8,500 కోట్లతో గోదావరి మహా పుష్కరాల ప్రణాళిక..**

13 నెలల్లో గోదావరి పుష్కరాలు రానున్నాయని మంత్రి తెలిపారు. ఈ ఏడాది కాలంలో వర్షా కాలం పోగా కేవలం 9 నెలల కాలం మాత్రమే అందుబాటులో ఉందని, ఈ తక్కువ కాలంలో ఏయే కార్యక్రమాలు చేయగలం అనే అంశంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. పుష్కరాలు జరిగే 6 జిల్లాల పరిధి కోసం దాదాపు రూ. 8,500 కోట్లతో భారీ ప్రతి పాదనలను సిద్ధం చేశామన్నారు. అన్ని శాఖలకు సంబంధించిన కార్యక్రమాలపై చర్చించామని, పనులు శరవేగంగా ప్రారంభించి నాణ్యతతో ఉండేలా చూస్తామన్నారు. పుష్కరాలు జరిగే జిల్లాల్లోని ప్రజాప్రతినిధుల ప్రతిపాదనలు ఇప్పటికే సీఎం చంద్రబాబునాయుడుకి పంపించామని, ఆయన క్రోడీకరించిన అనంతరం పూర్తి కార్యాచరణతో ముందుకు వెళ్తామన్నారు. సీఎం, డిప్యూటీ సీఎంలు ప్రత్యేక శ్రద్ధ వహించి పుష్కరాలను అద్భుతంగా నిర్వహించి ఇతోధికంగా నిధులు సమకూర్చాలని కృతనిశ్చయంతో ఉన్నారన్నారు.

**రూ.100 కోట్ల పంచాయతీరాజ్ నిధులు – ప్లాస్టిక్ రహిత పుష్కరాలు..**

గోదావరి పుష్కరాలు జరిగే 6 జిల్లాల్లో పంచాయతీరాజ్ శాఖ తరపున రూ. 100 కోట్ల నిధులు ఇచ్చేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవ చూపించడం సంతోషకరమన్నారు. దీని కోసం గ్రామాల్లో ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసి ఆయా ఘాట్లను బాగు చేసుకుని భక్తులకు సరైన పుణ్యస్నానం చేసేలా పంచాయతీరాజ్ శాఖ, గ్రామాలు, పరిపాలన విభాగాలు కలిసి యాక్షన్ ప్లాన్ తయారు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. పుష్కరాలకు వచ్చే దాదాపు 10 కోట్ల మంది భక్తులకు స్వచ్ఛమైన, పవిత్రమైన జలాల్లో పుణ్యస్నానాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఈసారి పుష్కరాలను పూర్తిగా 'ప్లాస్టిక్ రహితం'గా నిర్వహించాలనే సంకల్పంతో ఉన్నామన్నారు. డిప్యూటీ సీఎం సూచన మేరకు పంచాయతీల వారీగా స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. గోదావరిని తల్లిగా భావించి వ్యర్థాలు వేయకుండా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తామన్నారు. ఒక మోడల్ ఘాట్ ను ఏర్పాటు చేసి, దానిపై వచ్చే స్పందనను బట్టి అన్ని ఘాట్లను అదే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడతామన్నారు.

# తుని నియోజకవర్గంలో ఘనంగా ముగిసిన మహానాడు వేడుకలు

- **అన్ని క్లస్టర్ల పరిధిలో జరిగిన మహానాడు వేడుకలకు ఎమ్మెల్యే దివ్య హాజరు.**

**తుని (మనసులో మాట) మే 28.**

తుని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలు పార్టీ శ్రేణుల ఆనందోత్సవాల మధ్య అట్టహాసంగా ముగిసాయి.వర్చువల్ మహానాడు వేడుకలు నియోజకవర్గ పరిధిలో 10 క్లస్టర్ల పరిధిలో రెండురోజుల పాటు జరిగాయి ఇవాళ ప్రభుత్వ విఫ్ యనమల దివ్య క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన మహానాడు వేడుకలకు హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ఎన్టీఆర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి యనమల దివ్య తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడికి నివాళ్ళు అర్పించారు.



అనంతరం తుని పట్టణ శివారులోని అతిథి ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన క్లస్టర్ మహానాడు నాడు వేడుకలకు హాజరైన ఆమె టీడీపీ నేతలతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.తుని పట్టణ తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో రెండురోజుల పాటు మహానాడు వేడుకలు జరిగాయి.ఇక్కడ ఎన్టీఆర్ జయంతి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విఫ్ యనమల దివ్య ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళి అర్పించారు.అనంతరం భారీ కేక్ కట్ చేసిన నాయకులకు పంచిపెట్టారు. మహానాడు సందర్భంగా లక్కీడీప్ విజేతలకు వస్త్రాలు పంపిణీ చేసారు తొండంగి మండలంలో జరిగిన మహానాడు వేడుకలకు కూడా ఎమ్మెల్యే యనమల దివ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు.చోడిపల్లిపేట క్లస్టర్ వద్ద ఎన్టీఆర్ జయంతి వేడుకలకు విచ్చేసిన ఆమె దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేశారు.అలాగే కోటనందూరు మండలం పరిధిలోని రెండు క్లస్టర్ల పరిధిలో జరిగిన మహానాడు వేడుకలకు హాజరైయ్యారు.

రెండు చోట్ల ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు.పార్టీ పండుగ మహానాడు సభలను తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులంతా ఓం వేడుకగా వియవంతం చేసినందుకు పార్టీ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.

# సామర్లకోటలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**సామర్లకోట (మనసులో మాట) మే 28;**



కాకినాడ జిల్లా సామర్లకోట మఠం సెంటర్ వద్ద తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్ అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టి రామారావు జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రుల సత్తాను యావత్ భారతదేశం లోనే చాటి చెబుతూ, తెలుగుదేశం పార్టీ స్థాపనతో రాజకీయ చరిత్ర సృష్టించిన మహానేతగా ఎన్టీఆర్ చరిత్రలో నిలిచారని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అభివర్ణించారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే చినరాజప్ప, ముఖ్య నేతలు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. పేదల కోసం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఎన్టీఆర్ ఎనలేని పోరాటాలు సాగించినట్లు ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు. ఎన్టీఆర్ మార్గంలో ప్రతి నేతా కార్యకర్త నడవాలని, అప్పుడే తెలుగుదేశం పార్టీకి సార్ధకత చేకూర్తుందని రాజప్ప అన్నారు. ఎన్టీఆర్ ఆశయాల సాధనకు ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత నారా లోకేష్ నిరంతరం కృషి చేయడం అభినందనీయమన్నారు. ఎన్టీఆర్ జన్మదినోత్సవ కేకులు కట్ చేసి, మజ్జిగ చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బడుగు శ్రీకాంత్, అడబాల కుమార్ స్వామి, యార్లగడ్డ రవిచంద్ర, కంటే జగదీష్ మోహన్, గొల్తి సత్యనారాయణ, అందుగుల జార్జ్ చక్రవర్తి, మహిళా నేత రామలక్ష్మి, సత్యవతి, కాళ్ల రవీంద్ర, కాపవరపు కుమార్, పడాల వీరబాబు, గోలి సత్తిరాజు, తదితర నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యుగపురుషుడు ఎన్టీఆర్

- **టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జీ**

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 28:**

యుగపురుషుడు ఎన్టీఆర్ అని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జీ పేర్కొన్నారు. గురువారం తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లిలో ఎన్టీఆర్ 103వ జయంతి నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి. పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ వృత్తి, రాజకీయాల్లో నిబద్ధత కలిగిన నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. సినీ రంగంలో అత్యధిక పారితోషికం తీసుకుంటూ రాజకీయ రంగ ప్రవేశం చేశారన్నారు. 1982లో తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి, 9 నెలల తిరగకుండానే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. తాడిత, పీడిత, బడుగు , బలహీన వర్గాల ప్రతినిధిగా ఎన్టీఆర్ పనిచేసారన్నారు. కిలో రెండు రూపాయలకే బియ్యం, రూ.50లకే హార్స్ పవర్ విద్యుత్ అందించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. 1985 ఉప ఎన్నికల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు పరిమి వెంకటకృష్ణ, ఎంపీటీసీలు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

**తాడేపల్లిగూడెంలో...**

ఎన్టీఆర్ గురించి తెలియని భారతీయుడు ఉండరని, ఆరడుగులు పోత పోసిన విగ్రహం ఎన్టీఆర్ అని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జీ అన్నారు. గురువారం తాడేపల్లిగూడెం ఎన్టీఆర్ చౌక్ లో నందమూరి తారక రామారావు 103వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా బాబ్జీ మాట్లాడుతూ ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో మనం పనిచేయడం అదృష్టంగా భావించాలన్నారు. 200లకు పైగా స్థానాల్లో గెలుపొంది కాంగ్రెస్




పార్టీకి చరమగీతం పాడారన్నారు. ప్రతిపక్షానికి ప్రతిపక్ష హోదా లేకుండా చేసిన నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుజాతికి వన్నెతెచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఆంధ్ర రాష్ట్రం సుభీక్షంగా ఉందంటే ఎన్టీఆర్ చలవేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, బిజెపి రాష్ట్ర నాయకురాలు భోగిరెడ్డి ఆదిలక్ష్మి, టిడిపి పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు, నాయకులు గంధం సతీష్, కాకర్ల సుభద్ర, దాట్ల జగన్నాథరాజు, శ్రీరాముల విజయలక్ష్మి, బాలాజీ, చింతకాయల సత్యనారాయణ, కొల్లి రమావతి, పద్మనాభం మురళి, కళ్యాణం రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి

**జగ్గంపేట (మనసులో మాట) మే 28**

జగ్గంపేటలో మహానాడు రెండో రోజు కార్యక్రమంలో భాగంగా విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ,స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి అత్యంత ఘనంగా నిర్వహించారు.జగ్గంపేట క్లస్టర్ ఇంచార్జ్ దేవరపల్లి మూర్తి ఆధ్వర్యంలో కాకినాడ రోడ్‌లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్.వి.ఎస్. అప్పలరాజు, జగ్గంపేట మండల టీడీపీ అధ్యక్షుడు జీను మణిబాబు,పాండ్రంగి రాంబాబు హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి, క్షత్రియ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన డిజిటల్ మహానాడు వేదికగా కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపం



చానికి చాటిన మహనీయుడు, పేదల పెన్నిధి, అన్న స్వర్గీయ ఎన్టీఆర్ చూపిన బాటలోనే నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నాయకత్వం స్ఫూర్తిదాయకం. జిల్లా పార్టీని సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్న జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ సేవలు అభినందనీయం. అన్న ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

# పెద్దాపురం ఆర్డీవోగా రాధాఈకృష్ణ మూర్తి

**పెద్దాపురం (మనసులో మాట) మే 28;**



పెద్దాపురం రివ్యూ డివిజనల్ అధికారిగా రాధాకృష్ణమూర్తి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు శ్రీధర్ ఇన్చార్జ్ ఆర్డిఓ గా కొనసాగారు. వేట్లపాలెం ఘటనలో ఆర్డీవో శ్రీ రమణిని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సస్పెండ్ చేయడంతో అప్పటినుండి పెద్దాపురం రెవిన్యూ డివిజనల్ కార్యాలయానికి ఇన్చార్జ్ గా శ్రీధర్ వ్యవహరించారు. రాష్ట్రప్రభుత్వం రాధాకృష్ణమూర్తిని పెద్దాపురం ఆర్టీవోగా నియమించడంతో బుధవారం జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ను మర్యాదపూర్వకంగా కలిసి, బాధ్యతలు చేపట్టారు. గురువారం పెద్దాపురం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో బాధ్యతలు నిర్వహించి, ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఏర్పాటులకు తరలి వెళ్లారు.



## పెదపూడిలో ఘనంగా

# ఎన్టీఆర్ జయంతి

**పెదపూడి, (మనసులో మాట) మే 28;**

పెదపూడి మండలంలో గురువారం స్వర్గీయ ఎన్టీ రామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెదపూడి లో పిఎసిఎస్ చైర్మన్ పుట్టా గంగాధర్ చౌదరి, యూత్ నేత ఆరుమిల్లి అమ్మన్న చౌదరి ఆధ్వర్యంలో ఎన్.టి.రామారావు నేతలంతా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గొల్లల మామిడాడలో అనపర్తి ఏఎంసీ చైర్మన్ జుత్తుక సూర్యకుమారి కృష్ణ దంపతులు ఎన్టీఆర్కు నివాళులు అర్పించారు. ఎన్టీ రామారావు భారతరత్న పురస్కారాన్ని అందించాలని ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ సింగినీడి నాగ తిరుపతిరావు (కరకుదురు దత్తుడు) కోరారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి, అభివృద్ధి పథకాలకు ఎన్టీ రామారావు ఎనలేని కృషి చేసినట్లు సాగునీటి సంఘాల డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ సానా శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కోరా రామన్న చౌదరి, మందపల్లి సత్యనారాయణ, ఆరుమిల్లి వాసు, కరోతి కొండబాబు, ఎలిదిండి సత్యనారాయణ, మార్ని కాశి, కలవల కృష్ణమూర్తి, ఎలిదిండి సుబ్రమణ్యం, గొల్లల మామిడాడ పిఎసిఎస్ చైర్మన్ ద్వారంపూడి గోపిరెడ్డి, పలివెల బుజ్జి, తెలుగుదేశం పార్టీ పెదపూడి మండల శాఖ అధ్యక్షులు తిబిరిశెట్టి వీరన్న (గణేష్), యూత్ నేత బండారు నాగు, పెండెం అప్పన్న, ఆరుమిల్లీ ప్రసాద్, కాకర ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## నదులల్లో కాలుష్య నివారణకు..

# "ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ టాస్క్ ఫోర్స్" ఏర్పాటు

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 28:**

గోదావరి పుష్కరాలు-2027 దృష్ట్యా గోదావరి నది సహా రాష్ట్రంలోని ప్రధాన నదుల్లో కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం "ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ టాస్క్ ఫోర్స్"ను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాజమహేంద్రవరం వద్ద గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. పర్యావరణ, అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ టాస్క్ ఫోర్స్‌లో మున్సిపల్ పరిపాలన, పంచాయతీరాజ్, పరిశ్రమలు, వ్యవసాయం, మత్స్య శాఖ, పర్యాటక, దేవదాయ, నీటిపారుదల, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఉన్నతాధికారులతో పాటు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కాకినాడ, కోనసీమ, పోలవరం జిల్లాల కలెక్టర్లు సభ్యులుగా ఉంటారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. టాస్క్ ఫోర్స్ ప్రతి పక్షం సమావేశమై గోదావరి, ఇతర ప్రధాన నదుల్లో కాలుష్యానికి దారితీసే అంశాలను గుర్తించి, వాటి నివారణకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు పురోగతిని సమీక్షించనుంది. పుష్కరాల సందర్భంగా భక్తులకు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు.



## తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక "ఎన్టీఆర్"

- మహానాడు రెండవ రోజు ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు
- నాయకులు, కార్యకర్తలతో కలసి భోజనం చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 28:**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మక మహానాడు కార్యక్రమం రెండవ రోజు గురువారం రాజమహేంద్రవరం నగరంలోని హోటల్ జగదీశ్వరిలో నిర్వహించిన సమావేశానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. మహానాడు రెండవ రోజు కార్యక్రమాన్ని పురస్కరించుకుని విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు జయంతిని నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్ర పటానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత అని కొనియాడారు. సాధారణ ప్రజలకు రాజకీయాల్లో గౌరవ స్థానం కల్పించిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. పేదల సంక్షేమం, మహిళల సాధికారత, రైతు సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ఇప్పటికీ ఆదర్శంగా నిలిచాయన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. మహానాడు వేదికగా తీసుకునే తీర్మానాలు రాష్ట్ర భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేస్తాయన్నారు. పార్టీ కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి వెన్నెముక అని, వారి త్యాగాలు, కష్టపడి పని చేసే తత్వమే పార్టీని ప్రజల్లో నిలబెట్టిందని అన్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానాడు వేడుకలను విజయవంతం చేశారు.

## పాపయ్య చెరువులో అక్రమ మట్టి తవ్వకాలపై షోకాజ్ నోటీసు జారీ

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 28:**

తూర్పు గోదావరి జిల్లా రంగంపేట మండలం వడిశలేరు గ్రామ పరిధిలోని పాపయ్య చెరువులో అనుమతి లేకుండా మట్టి తవ్వకాలు, డీసిల్టింగ్ కార్యకలాపాల విషయంలో సంబంధిత అధికారులపై చర్యలు చేపట్టినట్లు సూపరింటెండెంట్ ఇంజనీర్ జీ శ్రీనివాస్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు చేపట్టిన చర్యల్లో భాగంగా, యాజమాన్య పరిధిలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో నిర్లక్ష్యం వహించినందుకు జగ్గంపేట వైఐ సెక్షన్‌కు చెందిన అసిస్టెంట్ ఇంజనీర్ వై శ్రీనివాసరావుకు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. మైన్స్ అండ్ జియాలజీ, ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసు శాఖల సంయుక్త తనిఖీ బృందం ఈ నెల 15న నిర్వహించిన తనిఖీల్లో పాపయ్య చెరువులో అక్రమ డీసిల్టింగ్ కొనసాగుతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 8 లోడెడ్ వాహనాలు, 5 ఖాళీ వాహనాలు, ఒక జేసీబీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గతంలో చెరువు డీసిల్టింగ్‌కు ఒక రైతుకు అనుమతి ఇచ్చినప్పటికీ, అనుమతి గడువు ముగిసిన తర్వాత కూడా పనులు కొనసాగించడంతో ఆ అనుమతులను రద్దు చేసి, కాషన్ డిపాజిట్‌ను జరిమానాగా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# తెలుగు జాతి గర్వకారణం ఎన్టీఆర్

- అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 28:**

స్వర్గీయ నట సార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా రాజమహేంద్రవరం నగరంలోని జేఎన్ రోడ్డులోని ఏకేసీ కళాశాల పక్కన ఉన్న డాక్టర్ నందమూరి తారక రామారావు మున్సిపల్ పార్కులో ఆయన విగ్రహానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు జాతి ఆత్మ గౌరవానికి ప్రతీక అని కొనియాడారు. మహానాడు రెండవ రోజు ఎంతో విశిష్టమైనదని, తెలుగు జాతి అభ్యున్నతి కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన ప్రాంతీయ పార్టీ టీడీపీ మాత్రమేనని తెలిపారు. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతిందని, పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోవడం, రాజధాని అంశంపై ప్రజలు ఇబ్బందులు పడిన పరిస్థితులు ఏర్పడ్డాయని విమర్శించారు. అలాంటి పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని బయటకు తీసుకురావాలనే సంకల్పంతో ప్రజలు కూటమి ప్రభుత్వానికి భారీ మెజారిటీతో పట్టం కట్టారని చెప్పారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. దేశానికి వచ్చే పెట్టుబడుల్లో గణనీయమైన వాటా ఆంధ్రప్రదేశ్‌కు రావడం తెలుగువారి సామర్థ్యానికి నిదర్శనమన్నారు. గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థలను విశాఖపట్నానికి తీసుకురావడం, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి ప్రముఖ సంస్థలను రాష్ట్రానికి ఆకర్షించడం చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనమన్నారు. ఎన్టీఆర్ మహిళా సాధికారతకు బాటలు వేసిన మహా నేత అని, మహిళలకు ఆస్తి హక్కులు కల్పించడం, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయడం వంటి సంస్కరణలు ఆయన ప్రారంభించారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో నారా లోకేష్ మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు దిశగా కృషి చేస్తున్నారని తెలిపారు. "కార్యకర్తలే అధినేత" అనే ఎన్టీఆర్ సిద్ధాంతాన్ని టీడీపీ నేటికీ కొనసాగిస్తోందని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు కార్పొరేషన్ చైర్మన్ పదవులు, డైరెక్టర్ పోస్టులు, ఎండోమెంట్స్ కమిటీలు, మైనారిటీ కమిటీలు, అర్బన్ సెంటర్స్ తదితర పదవుల్లో పెద్ద ఎత్తున అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. రాజమహేంద్రవరం నియోజకవర్గానికే సుమారు 300 మంది కార్యకర్తలకు బాధ్యతలు ఇచ్చి నాయకులుగా తీర్చిదిద్దామని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, ఒక ఇల్లు నిర్మాణం పూర్తయ్యేందుకు సమయం పట్టినట్లే రాష్ట్ర నిర్మాణానికి కూడా సమయం అవసరమని వివరించారు. గత ప్రభుత్వం ఎన్టీఆర్ పేరు వినిపించకుండా చేయాలని ప్రయత్నించిందని, కౌన్సిల్ తీర్మానంతో నిర్ణయించిన "డాక్టర్ నందమూరి తారక రామారావు పార్క్" పేరును మార్చే ప్రయత్నాలు చేశారని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి ఎన్టీఆర్ పేరు పునరుద్ధరించామని చెప్పారు. ఎన్టీఆర్ పేరు ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోతుందని, తెలుగు జాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ పేరు, తెలుగుదేశం పార్టీ చిర స్థాయిగా నిలుస్తాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రేపు కలెక్టరేట్లో జాబ్ మేళా

- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు
- జిల్లా ఉపాధి అధికారిణి సీహెచ్ శిరీష

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 28:**



తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరు కలెక్టర్ ప్రాంగణంలో ఈ నెల 30న (శనివారం) ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి సీహెచ్ శిరీష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో ప్రముఖ కంపెనీలైన లైన్ స్వయర్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, రవళి స్పిన్నర్స్, ఠాగూర్ లబోరేటోరీస్, అవంతి ఫ్రోజెన్ ఫుడ్స్, కియా మోటార్స్, లార్సెన్ టర్బో, ఆకాశం హాస్పిటల్, కిమ్స్ హాస్పిటల్, మెడ్ప్లస్ మరియు టీమ్ లీజ్ సంస్థలలోని పలు రకాల పోస్టుల భర్తీ కోసం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఎస్ఎస్సీ, ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్, ఏదైనా డిగ్రీ, ఎంబీబీఎస్, ఫార్మసీ, నర్సింగ్, ఎంబీఏ పూర్తి చేసి, అనుభవం ఉన్న లేదా ఆసక్తి గల 19 నుండి 32 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని వివరించారు. ఎంపికైన వారికి తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు నేరుగా "ఎంప్లాయిమెంట్ డాట్ ఏపీ డాట్ జీఓవీ డాట్ ఇన్" లింకు ద్వారా తమ పూర్తి వివరాలతో నమోదు చేసుకుని, రెజ్యూమ్, ఆధార్ కార్డు, సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9533221189 నంబర్‌ను సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి అధికారిణి శిరీష తెలిపారు.

## పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు

- జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 28:**



జిల్లాలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలతో కూడిన మానవ వనరులను అభివృద్ధి చేయడం, ఉపాధి అవకాశాలను బలోపేతం చేయడం లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న "వన్ డిస్ట్రిక్టు - వన్ స్కిల్ విజన్" కార్యక్రమం కింద "స్కిల్ గ్యాప్ అసెస్‌మెంట్ డ్రైవ్" నిర్వహిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పరిశ్రమల ప్రస్తుత, భవిష్యత్తు మానవ వనరుల అవసరాలను గుర్తించేందుకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు ఈ నెల 29న ఉదయం 10.30 గంటలకు రాజమండ్రి కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, పరిశ్రమల యాజమాన్యాలు, ప్రతిష్ఠాత్మక సంస్థల ప్రతినిధులు తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఆయా పారిశ్రామిక సంస్థల్లో ప్రస్తుతం ఎదురవుతున్న నైపుణ్య మానవ వనరుల కొరత, నియామక సమస్యలు ఉన్న ఉద్యోగ హోదాలు, అవసరమైన సాంకేతిక నైపుణ్యాలు, కొత్తగా ఏర్పడుతున్న నైపుణ్య అవసరాలపై వివరాలు అందించాలని సూచించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణా కార్యక్రమాల రూపకల్పనకు ఈ సమావేశం ఉపయోగ పడుతుందని తెలిపారు. పరిశ్రమలకు సిద్ధంగా ఉన్న నైపుణ్య మానవ వనరులను తయారు చేయడం, జిల్లాలో ఉపాధి అవకాశాలను పెంపొందించడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నోడల్ అధికారిగా జిల్లా ఉపాధి అధికారి సీహెచ్ శిరీష వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. సమావేశానికి సంబంధించిన మరిన్ని వివరాలకు, సమావేశంలో భాగస్వామ్యం కావాలనుకునే వారు 7093166121, 9492168132, 7396740041 నెంబర్లను సంప్రదించాలని శిరీష విజ్ఞప్తి చేశారు.

# ఎన్టీఆర్ ఆశయాల సాధనకే టీడీపీ ప్రయాణం

- డిజిటల్ మహానాడుతో కార్యకర్తలకు నూతన దిశా నిర్దేశం
- కేడర్‌తో కలసి ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 28:**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తలే పార్టీకి వెన్నెముకగా నిలుస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. స్థానిక తిలక్ రోడ్డు లోని వాగ్దేవు కల్యాణ మండపంలో నిర్వహించిన 10వ క్లస్టర్ డిజిటల్ మహానాడు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి మహానేత, తెలుగు జాతి ముద్దుబిడ్డ నందమూరి తారక రామారావు జయంతిని ఘనంగా నిర్వహించారు.



ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆదిరెడ్డి అప్పారావు..అనంతరం కేడర్‌తో కలసి భోజనం చేశారు.

కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ...తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఆయన రాజకీయాలు చేశారన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందన్నారు.ప్రస్తుత కాలానికి అనుగుణంగా డిజిటల్ మహానాడు నిర్వహించడం ద్వారా పార్టీ కార్యకర్తలకు సాంకేతిక పరిజ్ఞానం చేరువవుతోందని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, యువతకు ఉపాధి కల్పన, మహిళా సాధికారత లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

మహానాడు తీర్మానాలు రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే విధంగా ఉన్నాయని, పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు, కార్యకర్త అంకిత భావంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, మహిళా నాయకులు, యువ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీసు కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి

- నివాళులర్పించిన జిల్లా పోలీసు అధికారులు

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 28:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను జిల్లా పోలీసు అధికారులు ఘనంగా నిర్వహించారు. తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నందమూరి తారక రామారావు విగ్రహానికి అడిషనల్ ఎస్పీ (ఏఆర్) ఎల్ చెంచిరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత అన్నారు. సినీ రంగంలో అపూర్వ విజయాలను సాధించి, అనంతరం రాజకీయ రంగంలో ప్రవేశించి ప్రజా సేవకు అంకితమై పనిచేశారన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. సమాజ సేవ, క్రమశిక్షణ, ప్రజల పట్ల అంకిత భావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ (ఎస్.బీ) బీ రామకృష్ణ, డీఎస్పీ (ఏఆర్) టీవీఆర్కే కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అనపర్తి నియోజకవర్గంలో మహానాడు వేడుకలు

**అనపర్తి( మనసులో మాట), మే 28:**

అనపర్తి మండలంపొలమూరు ఎస్ వి ఆర్ ఫంక్షన్ హాల్ లో, టిడిపి జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించిన యువ నేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి. పెద్ద ఎత్తున హాజరైన పసుపు సైనికులు. అనపర్తి, పొలమూరు, కుతుకులూరు, వడిశలేరు, వీరంపాలెం, బిక్కవోలు, కొమరిపాలెం, మామిడాడ 1&2, పెద్దాడ గ్రామాలలో జరిగిన మహానాడు కార్యక్రమం. కార్యకర్తలు అంతా డిజిటల్ హాజరు నమోదు చేయించుకుని, మహానాడు కార్యక్రమాన్ని సుమారు 4000 మంది ఆసక్తిగా తిలకించడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగానికి జేజేలు పలికిన కార్యకర్తలు. అనపర్తి నియోజకవర్గం లోని పది క్లస్టర్లలో డిజిటల్ మహానాడు వేడుకగా జరిగింది. అనపర్తి మండలం రామవరం లోని ఎస్ వి ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన క్లస్టర్ 2 మహానాడు ను నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి టిడిపి జెండాను ఎగురవేసి వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా మహానాడు వేదికలో కేంద్ర కార్యాలయంలో జరిగిన వేడుకలను ముఖ్య నేతల ప్రసంగాలను టిడిపి కార్యకర్తలు టీవీల ద్వారా ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ సందర్భంగా మనోజ్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఏ రాజకీయ పార్టీలను లేని విధంగా టిడిపిలో కార్యకర్తలు పనిచేస్తారని అన్నారు. కార్యకర్తల సంక్షేమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయమని, లోకేష్ నాయకత్వంలో టిడిపి మరింత బలోపేతం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తమలంపూడి సుధాకర రెడ్డి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను) ఆళ్ల గోవిందు,కర్రి శేషారత్నం,కర్రి సత్య గౌరి,మల్లిడి శ్రీనివాస రెడ్డి (వైజాగ్ శ్రీను) పల్లె వాసు తదితరులు పాల్గొన్నారు.





## పెదపూడి మండలంలో వడగళ్ల వాన, భారీ నష్టం

**పెదపూడి (మనసులో మాట) మే 28;**

కాకినాడ జిల్లా పెదపూడి మండలంలో గురువారం తుఫాన్ తరహాలో వడగళ్ల వర్షం, ఈదురు గాలులు అలజడి సృష్టించాయి. ఆకస్మిక వడగళ్ల వర్షంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. తుఫాన్ తరహాలో ఈదుర గాలి కారణంగా మండలంలోని రాజుపాలెం గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫర్మర్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. గ్రామంలో విద్యుత్తు లైనులకు భారీ నష్టం ఏర్పడటమే కాకుండా ముగ్గురి పూరిపాకలు కూలిపోయినట్లు గ్రామాభివృద్ధి కమిటీ కన్వీనర్ గెద్దాడ రాంబాబు తెలిపారు. ఒకపక్క వడగళ్ల వర్షం, మరో పక్క సుడిగాలి సంభవించడంతో భారీ నష్టం వాటిలిందన్నారు.

విద్యుత్ శాఖ తక్షల చర్యలు చేపట్టాలని, ప్రభుత్వం ఆదుకోవాలని రాంబాబు కోరారు. కాత్రావులపల్లి నరసారావు పేట ప్రధాన రహదారిలో చింతపల్లి లోకులు వద్ద చెట్లు విరిగి పడటంతో ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. ప్రయాణికులకు తృటిలో పెద్ద ప్రమాదం తప్పిందని చింతపల్లికి చెందిన మందపల్లి సురేష్ తెలిపారు. గంద్రేడు గ్రామంలో వడగళ్ల వాన దంచి కొట్టిందని కర్రీ శ్రీనివాసరావు అనే గ్రామస్తులు తెలిపారు. మండు వేసవిలో తుపాన్ తరహా వడగళ్ల వాన, ఈదురు గాలులు అలజడి సృష్టించాయి. అకాల వడగళ్ల వర్షం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు.



## నేడు కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో.. రెండవ ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం

- ఆర్డీవో కే ఆనందరావు

**తూర్పు గోదావరి జిల్లా బ్యూరో**
**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 28:**



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా 2వ వారం ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి కే ఆనందరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో తొలి సారిగా మే 22న కొవ్వూరు నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించామని ఆయన పేర్కొన్నారు.

ప్రతి శుక్రవారం ఒక నియోజకవర్గ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే ఎంపిక చేసిన మండలాల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ మేరకు కొవ్వూరు నియోజకవర్గానికి సంబంధించిన 2వ "గ్రీవెన్స్ డే" కార్యక్రమాన్ని ఈ నెల 29 న ఉదయం 9.30 గంటలకు కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించనున్నారని పేర్కొన్నారు. కొవ్వూరు నియోజకవర్గ పరిధిలోని కొవ్వూరు, తాళ్లపూడి, చాగల్లు మండలాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొంటారని తెలిపారు.

## ఆడబిడ్డ కన్నీరు తుడిచిన మంత్రి కందుల దుర్గేష్

**నిడదవోలు (మనసులో మాట)మే28**

సమాజంలో అండలేని మహిళలపై, పేదలపై జరిగే అన్యాయాలను సహించేది లేదని, ప్రతి ఒక్క ఆడబిడ్డకు కూటమి ప్రభుత్వం రక్షణగా నిలుస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మరోసారి నిరూపించారు. నిడదవోలు పట్టణం సుబ్బరాజుపేటకు చెందిన మాండ్రుమాక శీలావతి అనే నిస్సహాయ మహిళకు జరిగిన అన్యాయంపై మంత్రి దుర్గేష్ తక్షణమే స్పందించి, ఆమెకు కొండంత అండగా నిలిచారు. గురువారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో మంత్రి కందుల దుర్గేష్ ని కలిసిన శీలావతి అనే మహిళ కన్నీరుమున్నీరవుతూ తన ఆవేదనను పంచుకున్నారు. సుబ్బరాజుపేట గ్రామంలో తమకు వారసత్వంగా వచ్చిన, తమ బతుకుదెరువుకు ఆధారమైన 5 సెంట్ల స్థలాన్ని వైసీపీకి చెందిన ఊర్ల హరికృష్ణ అనే వ్యక్తి దౌర్జన్యంగా ఆక్రమించుకున్నాడని మంత్రి దుర్గేష్ ఎదుట వాపోయారు. తాను అత్తగారింటికి (దెందులూరు) వెళ్లిన సమయాన్ని అదునుగా చూసుకుని, అధికారం, బలగంతో ఆ స్థలం తనదేనంటూ సదరు వ్యక్తి దౌర్జన్యానికి దిగాడని, న్యాయం చేయమని ప్రశ్నిస్తే కనీసం మహిళ అని కూడా చూడకుండా భౌతిక దాడులకు తెగబడ్డారని ఆమె కన్నీళ్లతో మంత్రి దుర్గేష్ కి ఫిర్యాదు చేశారు. గతంలో అధికారుల చుట్టూ తిరిగినా న్యాయం జరగకపోవడంతో, ఆఖరి ప్రయత్నంగా మంత్రి దుర్గేష్ ని నమ్ముకుని వచ్చానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత మహిళ కన్నీళ్లు, ఆమె పడుతున్న మానసిక క్షోభను చూసి మంత్రి కందుల దుర్గేష్ తీవ్రంగా చలించిపోయారు. ఆడబిడ్డలను వేధించినా, వారి ఆస్తులను అక్రమంగా లాక్కున్నా ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. వెంటనే స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఎమ్మార్వో లతో ఫోన్‌లో మాట్లాడి, తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

మనసులోమాట
KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

# కల్తీకి బ్రాండ్ అంబాసిడర్ జగన్

- జగన్ రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ వ్యాధి లాంటివాడు
- టిడిపిలో మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చారిత్రాత్మక నిర్ణయం
- మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ హరీష్ మాధుర్

**కాజులూరు, మనసులో మాట, మే 28**

వైసీపీ అధినేత జగన్ రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ వ్యాధి లాంటివాడని, అలాగే కల్తీకి బ్రాండ్ అంబాసిడర్ అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఘాటుగా విమర్శించారు. గురువారం మహానాడు రెండో రోజు కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండలంలో కోలంక, టీ మామిడాడ , గొల్లపాలెం కేంద్రాల్లో హైబ్రిడ్ మహానాడు కార్యక్రమాలు నిర్వహించారు. కోలంక గ్రామంలో శ్రీ విగ్నేశ్వర కన్వెన్షన్ హాల్లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అమలాపురం ఎంపీ హరీష్ మాధూర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుత్తుల సాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు, నియోజకవర్గ పరిశీలకు రాలు మజ్జి పద్మావతి, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండో రోజు హైబ్రిడ్ మహానాడు ఉత్సాహభరితంగా జరుగుతుందన్నారు. మహిళలకు పెద్దపీట వేస్తూ అధిష్టానం పలు కీలక తీర్మానాలు చేయడం హర్షనీయమన్నారు. మహిళలకు సమాన హక్కులు కల్పించడంతో పాటు, సూపర్ సిక్స్ హామీలు విజయవంతంగా అమలు చేశామన్నారు. స్త్రీ శక్తి పథకం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు పంపిణీ, తల్లికి వందనం వంటి మహిళా సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వ పాలన సాగుతుందని, దీనికి విరుద్ధంగా జగన్ తన తల్లిని, చెల్లిని బయటకు గెంటేసిన పరిస్థితి ఉందన్నారు. వైసీపీకు టిడిపి పార్టీకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని చమత్కరించారు. జగన్ రాష్ట్రానికి పట్టిన క్యాన్సర్ వ్యాధి లాంటి వాడని, జే బ్రాండ్ పేరుతో నకిలీ మద్యం, గంజాయి, అక్రమ మైనింగ్ లను పెంచి పోషించారన్నారు. కూటమి ప్రభుత్వం చరిత్రను తిరగరాస్తు 164 సీట్లు సాధిస్తే, జగన్ 151 సీట్ల నుంచి 11 సీట్లకు తగ్గించుకుని రికార్డు నమోదు చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో 11 సీట్ల నుంచి ఒక సీటుకే పరిమితం అవుతారని జోస్యం చెప్పారు. టిడిపి పార్టీ కార్యకర్తల సంక్షేమం లక్ష్యంగా ఎవరైనా అకాల మరణం చెందితే ఐదు లక్షల ప్రమాద బీమా అమలు చేస్తున్నామన్నారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ బాలయోగి మాట్లాడుతూ రానున్న 2029 ఎన్నికల్లో తమ పార్టీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు కోసం అధిష్టానం తీర్మానం చేయడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. కేంద్ర ప్రభుత్వం 33% అమలు చేసేందుకు చేసిన ప్రయత్నాలు విపక్షాల వల్ల అమలు కాకపోయినా, మహిళా సాధికారత లక్ష్యంగా టిడిపి ఈ నిర్ణయం తీసుకోవడం మహిళ లోకానికి ఇచ్చే గౌరవంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్రంలో 1875 క్లస్టర్లలో విజయవంతంగా హైబ్రిడ్ మహానాడు రికార్డు స్థాయిలో జరిగిందన్నారు. పార్టీ స్థాపించిన తొమ్మిది మాసాల్లోనే అధికారం చేపట్టిన ఎన్టీఆర్ ఆశయ సాధనలో సీఎం చంద్రబాబు నాయుడు, పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ నడుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాజులూరు మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ వనుం వీరబ్రహ్మం, కో క్లస్టర్ దదాల సత్తిబాబు, కోటిపల్లి , సిరిపురం డీ సీలు దాట్ల విజయ గోపాల రాజు , పేపకాయల నారాయణరావు , దాట్ల బుచ్చి బాబు , కురుపూడి కొండనిమ్మకాయల రామమూర్తి, పల్లిపాలెం సహకార సంఘ అధ్యక్షుడు నరసింహామూర్తి చుండ్రు వీర్రాజు చౌదరి అంగర కృష్ణ తాడి రామారెడ్డి రేవు శ్రీను, గుబ్బల అర్జున్ , బొండా కృష్ణ తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు

**అమలాపురం( మనసులోమాట) మే 28 :**



నటరత్న నందమూరి తారకరామారావు జయంతి వేడుకను అమలాపురంలో దుర్గా మల్లేశ్వర స్వామి కార్పెంటర్ చేతివృత్తుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్ కే బి ఆర్ కాలేజ్ ఎదురుగా ఉన్న స్వర్గీయ నటరత్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా చేతవృత్తు సంఘం అధ్యక్షుడు దేవాదుల సూర్యనారాయణ మాట్లాడుతూ రాజకీయ రంగంలో మంచి మార్పు తీసుకువచ్చిన ఎన్టీఆర్ పేదలపాటి పెన్నిధని రెండు రూపాయల కిలో రేషన్ బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి నాయకుడైన మండలాల వ్యవస్థ ను తీసుకొచ్చి గ్రామాల అభివృద్ధికి పాటుపడ్డారన్నారు.ప్రజా సేవకుడైన నందమూరి తారక రామారావుకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి గున్నేపల్లిభీమశంకరం, కముజు సుందరరావు, పొలామూరి రామ కృష్ణ, బొక్కా శ్రీనివాసు, లంక రమేష్, కె. రాంబాబు, టి.వెంకటరావు, అయినవిల్లి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## ముఖహాజరు పడక ఉపాధి కూలీలకు తీవ్రనష్టం

**అయినవిల్లి( మనసులోమాట) మే28:**



మహత్మగాంధీ ఉపాధి హామీ పథకంలో గతంలో 100 రోజులు కేంద్ర ప్రభుత్వం పనికల్పించగా ప్రస్తుతం125 రోజులు పని కల్పిస్తుంది. ఇది ఇలా ఉండగా ఉపాధికూలీలకు గతంలో పని రోజులకు సంబంధించి హాజరుపట్టీ నిర్వహించగా ప్రస్తుతం ఆదేశాలనుసారం ఉపాధికూలీలకు ముఖ హాజరును తీసుకుంటున్నారు. ఈ క్రమంలో కొంత మంది కూలీలకు ముఖహాజరు పడక పని రోజులు కోల్పోతున్నారు. అయినవిల్లి మండలంలో 200 మంది కూలీలు ఈ విధంగా పనికోల్పోతున్నారు. దీనిపై మండల ఏపిఓ ను వివరణ కోరగా ఇటువంటి ఘటనలపై ఉన్నతాధికారులతో చర్చించాలని ప్రస్తుతం ఉపాధి కూలీలకు న్యాయం చేయడానికి మాచేతుల్లో ఏమీలేదన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి ఉపాధికూలీలకు ముఖహాజరుపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 28 :**

పెంటపాడుకు చెందిన కర్రి వెంకటరెడ్డి ఇటీవల వడగాల్పులకు మృతి చెందారు. రెడ్డి సంఘం దృష్టికి ఏఎంసీ డైరెక్టర్ కొవ్వూరి లక్ష్మణ రెడ్డి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గురువారం రెడ్డి సంఘం రూ.1.27 లక్షలు, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ రూ.25వేలు, జనసేన నాయకుడు తోటి గోపీ రూ.10 వేలు వెరసి రూ.1.62లక్షలను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ద్వారంపూడి వేణుగోపాల్ రెడ్డి, మేడపాటి చెల్లా రెడ్డి గారు, కొవ్వూరి నాగేందర్ రెడ్డి, కొవ్వూరి ప్రసాద్ రెడ్డి, పెంటపాడు జనసేన పార్టీ మండల అధ్యక్షులు పుల్లా బాబి, గ్రామ అధ్యక్షులు చామన సురేష్, ద్వారకాతిరుమల ట్రస్ట్ బోర్డు మెంబర్ మధులత, దాసరి శ్రీనివాస్, దారపురెడ్డి శ్రీనివాస్, పాలూరి వెంకటేశ్వరరావు, సుబ్బరాజు, రాచర్ల గిరి, అడబాల మురళీ, చాపల రమేష్ గారు పాల్గొన్నారు.





## ఘనంగా ఎన్టీ రామారావు జన్మదిన వేడుకలు

**గండేపల్లి (మనసులో మాట) మే 28:**

గండేపల్లి మండలం ఎన్ టి రాజపురం గ్రామంలో జడ్పిటిసి పరిమి బాబు సేన ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా గ్రామంలో ఉన్న ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు మాట్లాడుతూ ఎన్టి రామారావు ఆంధ్రప్రదేశ్ కు ఎనలేని సేవలు చేశారని కొనియాడారు పేదవాడికి కూడు ,గుడ్డ, గూడు అనే నినాదంతో పేద వాళ్లకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత మరియు రెండు రూపాయల కిలో బియ్యం తెచ్చిన ఘనత రామారావుది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పరిమి రాజు, బిక్కిన గంగాధరావు, పరిమి నాగేశ్వరావు, బొల్లిన సత్తిబాబు, సాకూరి రామకృష్ణ, బిక్కిన రమణ, గుర్రాల సత్యనారాయణ పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఎన్టీఆర్ 103 వ జయంతి

- తెలుగు జాతికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన మహా నేత ఎన్టీఆర్
- డీఆర్వో టీ సీతారామ మూర్తి

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 28:**



తెలుగు ప్రజల ఆరాధ్యుడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 103వ జయంతిని గురువారం రాజమహేంద్రవరం కలెక్టరేట్ లో అధికారిక కార్యక్రమంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్ర పటానికి జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామమూర్తి, ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామ మూర్తి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ కొనియాడారు. సినీ రంగం వెండి తెరపై రాముడిగా, కృష్ణుడిగా కోట్లాది ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయిన ఆయన, రాజకీయ రంగంలోనూ ప్రజా నాయకుడిగా విశేష సేవలు అందించారని కొనియాడారు. కథా నాయకుడిగా ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించుకున్న ఆయన, అనంతరం రాజకీయాల్లోకి ప్రవేశించి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారని, రూ.2లకే కిలో బియ్యం పథకం ద్వారా పేదల ఆకలి తీర్చేందుకు కృషి చేశారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం అన్నా క్యాంటీన్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కేఆర్ఆర్సీ ఎస్డీసీ కే భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ "కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు... మహాపురుషులౌతారు" అనే మాటకు నిలువెత్తు నిదర్శనం ఎన్టీఆర్ అని తెలిపారు. 1923 మే 28న కృష్ణా జిల్లా నిమ్మకూరులో జన్మించిన ఎన్టీఆర్ తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన యుగ పురుషుడని అభివర్ణించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలుగు ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకొచ్చిన ఆధునిక సంఘ సంస్కర్తగా ఎన్టీఆర్ చిరస్మరణీయులని, ఆయన సేవలను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా చిరంజీవి పీ నాగ శ్రీ శయన్ ప్రదర్శించిన మోనో యాక్షన్ అందర్నీ విశేషంగా ఆకట్టుకుంది. అద్భుతమైన నటనతో శయన్ ఆకట్టుకున్నాడని, నటనలో ఎన్టీఆర్ అంత స్థాయికి ఎదగాలంటూ డీఆర్వో టీ సీతారామమూర్తి ఆశీర్వదించారు. శాలువాతో చిరంజీవి నాగ శ్రీ శయన్ ను డీఆర్వో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేఆర్సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే భాస్కర్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కేఎన్ జ్యోతి, ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ పీ శ్రీనివాస శర్మ,



## అభిమానుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

**మండపేట (మనసులో మాట) మే 28**

విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలు నియోజకవర్గం వర్గం లో మండపేట, కపిలేశ్వరపురం, రాయవరం మండలాల్లో టీడీపీ నేతలు అభిమానుల ఆధ్వర్యంలో రైతుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వల్లూరి శ్రీను, బీజేపీ సీనియర్ నాయకులు కోన సత్యనారాయణ హాజరై ఎన్టీఆర్, తెలుగుతల్లి, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్టీఆర్ 1982లో టీడీపీని స్థాపించి కేవలం 11 నెలల్లోనే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసేతర తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారని గుర్తుచేశారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, సగం ధరకే చేనేత వస్త్రాలు, రైతులకు సబ్సిడీ విద్యుత్తు వంటి ప్రజాకర్షక పథకాలతో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నేత గొడవర్తి రామచంద్రరావు, రైతులు మాండు శ్రీను, అక్కిన వెంకట్రావు, దేవెళ్ల నారాయణరావు, సూరపురెడ్డి పెదకాపు, సంగిరెడ్డి వేంకన్న, బోళ్లబాబి, దేవళ్లవాసు, చింతలపూడి సత్తిబాబు, శేషపల్లి రాజు తదితరులు సహా సుమారు 50 మంది రైతులు పాల్గొన్నారు.



## పద్వారంపూడిలో ఘనంగా బక్రీద్

- **ద్వారపూడిలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు**

**మండపేట (మనసులో మాట) మే 28**

బక్రీద్ పండుగ లో పరోపకారం ఇమిడి ఉందని ద్వారాపూడి మస్జిద్ ఇమామ్ కరిముల్లా పేర్కొన్నారు. మండపేట మండలం ద్వారపూడి లో గురువారం ఈదుల్ అదా ప్రత్యేక ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు.ద్వారపూడి మదీనా మస్జిద్ లో ఇమామ్ కరీముల్ల సారథ్యంలో ఈద్ ఉల్ అదా పండుగ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మానవాళికి సుఖశాంతులతో , సంపదలు చేకూరాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఇమామ్ కరీముల్లా మాట్లాడుతూ ప్రతి ముస్లిం తమ సమాజం లోని పేద ముస్లిం ల సంక్షేమం కోసం కృషి చేస్తారని పేర్కొన్నారు. సోదర భావం, మతసామరస్యం ఇస్లాం మతం సందేశాన్ని అందజేస్తుందని తెలిపారు.మహనీయ మహా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లాం వారి బోధనలు ఈ ప్రపంచ మానవాళి కి ఆదర్శం గా నిలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ కరిముల్లా,కమిటి చైర్మన్ డాక్టర్ వలీషా, సబ్యులు అఖి సిరాజుద్దీన్,ఇబ్రహీం, బషీర్, మదీన్ష, రఫీ, బాబులు పెద్ద సంఖ్యలో ముస్లిం లు పాల్గొన్నారు.

# ఆంధ్రుల ఆత్మ గౌరవం ఎన్టీఆర్

- **తెలుగు జాతి ముద్దుబిడ్డ**
- **పేద వర్గాల సంక్షేమ ధీరుడు**
- **ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు**

**మండపేట (మనసులో మాట) మే 28**

ఆంధ్రుల ఆత్మ గౌరవం అంటేనే నందమూరి తారక రామారావు అని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. నియోజక వర్గం లోని అన్ని గ్రామాల్లో వాడ వాడ లలో వేగుళ్ళ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు నాయకులు కార్యకర్తలు అభిమానులు నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ ను స్మరిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించారు.తొలుత మండపేట నియోజకవర్గ టీడీపీ కార్యాలయం లో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అక్కడి నుండి ఊరేగింపు గా వాణి మహల్ కరాచీ సెంటర్ కు చేరుకున్నారు. ఇక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ దేశ రాజకీయాలలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు ఇచ్చిన తరువాత మార్పు మొదలైందని తెలిపారు. సీఎం చంద్రబాబు తీసుకువచ్చిన ఎస్‌హెచ్‌జీ గ్రూప్‌లు మహిళల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వెల్లడించారు. మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు తీసుకువస్తే కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని మండిపడ్డారు. బిల్లుతో సంబంధం లేకుండా టీడీపీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కలిపిస్తూ తీర్మానం చేశారని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వర రావు పేర్కొన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మారుమూల గ్రామం నుంచి వచ్చి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారని.. సినిమాల్లో తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ బిరుదును పొందారన్నారు. ఎన్టీఆర్ 1982లో టీడీపీ పార్టీని స్థాపించారని.. 100 ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్లతో పెకిలించి విజయం సాధించారని తెలిపారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ముందుకు వెళ్లారన్నారు.



సీఎం చంద్రబాబు సారథ్యంలో ఏపీ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తోందన్నారు. కార్యకర్తల కోసం లోకేశ్ సంక్షేమ నిధిని ఏర్పాటు చేశారన్నారు. అనంతరం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ఎమ్మెల్యే వేగుళ్ళ స్వయంగా మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు మత్స నాగు, అమలాపురం పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి అధికార ప్రతినిధి వాదా ప్రసాదరావు, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి, కాళ్ళకూరి స్వరాజ్య భవాని, వాకాచర్ల వాసంతి, షేక్ వల్లి జానీ, మలసాని సీతామహాలక్ష్మి, పితాని జ్యోతి, బొడ్డు సత్యనారాయణ, కొవ్వాడ అప్పన్నబాబు, సాదనాల చక్రపాణి, వాకచర్ల గుప్తా, గడి రాంబాబు, కాటా గోపి, పెందుర్తి ప్రదీప్, పిల్లి గణేశ్వర రావు,కడియాల గోవిందు,గండి నాగేశ్వరరావు,టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు టిడిపి సిద్ధంగా ఉంది

- **చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్**

**చింతలపూడి( మనసులో మాట) మే 28 :**

ఏలూరు జిల్లా లింగపాలెం మండలం రంగాపురంలో వర్చువల్ మహానాడు 2026 ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడికి కూడు, గుడ్డ,నీడ కనీస వసతులు కల్పించాలని లక్ష్యంతో అన్న ఎన్టీఆర్ టిడిపిని స్థాపించి, పేదవాడికి అండగా నిలిచారని అన్నారు. అదే లక్ష్యంతో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి సంక్షేమం రెండు సమతౌల్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు.తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యేగా పనిచేయటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాబోయే తరాలకు అభివృద్ధి ఫలాలను అందించాలని లక్ష్యంతో ముందుచూపుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈరోజు ఒక విజన్ తో పని చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మన పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గరిమెళ్ళ. చలపతి రావు, మాజీ జడ్పిటిసి గుత్తా.సత్యసాయి వరప్రసాద్, రంగాపురం మాజీ సర్పంచ్ ముసునూరి. రాము, రంగాపురం సొసైటీ ప్రెసిడెంట్ ఇనుగంటి. దినేష్ బాబు, గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ పల్లి.శ్రీను, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు.నత్త నాగేంద్ర, టిడిపి నాయకులు శాఖమూడి. శ్రీను, బొల్లిన. పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో మహానాడు కార్యక్రమం

**జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నవీన్**

గండేపల్లి (మనసులో మాట) మే 28: తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు 2026 కార్యక్రమంలో భాగంగా గండేపల్లి మండలం మురారి గ్రామంలో క్లస్టర్ ఇన్చార్జి జాస్తి వసంత్ ఆధ్వర్యంలో డిజిటల్ మహానాడు అత్యంత వైభవంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా మురారి గ్రామంలో సీనియర్ నాయకులు దివంగత కందుల కొండయ్య దొర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు,పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటినుంచి మహానాడు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అయితే ఇప్పుడు జరిగేది వినూత్న రీతిలో మహానాడు నిర్వహించడం జరుగుతుందన్నారు. మంచి విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని పార్టీలో రెండు సంక్షోభాలను ఎదుర్కొని పార్టీని నిలబెట్టారన్నారు. రోజుకు 18 గంటల పాటు కష్టపడి పార్టీ కోసం పనిచేస్తున్న చంద్రబాబును కొనియాడారు. అనంతరం క్లస్టర్ ఇన్చార్జ్ జాస్తి వసంత్, పోతుల మోహన్రావు మాట్లాడుతూ ఇంధన పొదుపు లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 1847 క్లస్టర్లలో డిజిటల్ మహానాడు నిర్వహిస్తున్నామని తెలిపారు.జగ్గంపేట నియోజకవర్గంలోనే 12 క్లస్టర్లలో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతోందని పేర్కొన్నా



రు. వాహనాల రాకపోకలు తగ్గినప్పటికీ కార్యకర్తల్లో ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదని, డిజిటల్ విధానం ద్వారా ఇంధనంతో పాటు, సమయం, వ్యయం కూడా ఆదా అవుతోందని వివరించారు.ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని,కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, పోతుల మోహన రావు, కోర్పు సాయి తేజ, పరిమిబాబు, సుంకవల్లి రాజు,కంటిపూడి సత్యనారాయణ,బొల్లం రెడ్డి రామకృష్ణ,గద్దే అబ్బన్న,దారా యేసు రత్నం,అడబాల ఆంజనేయులు,సుంకవల్లి రమేష్ కేతినబాబి, శీలా మంతుల వీరబాబు, పయిన్ని వెంకటేశ్వరరావు,టిడిపి నాయకులు, క్లస్టర్,యూనిట్, బూత్ ఇన్చార్జిలు, కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఎన్టీఆర్ జయంతి, వర్ధంతి రోజుల్లో మద్యపాన నిషేధం అమలు చేయాలి...

- మహానాడు తీర్మానం వహించాలి...
- సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు

**కాకినాడ (మనసులో మాట) మే 28**

ఎన్ టి ఆర్ జయంతి సందర్బంగా సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు గురువారం శ్రద్దాంజలి ఘటించారు. కాకినాడ శివారు ఏటిమొగ ఎర్రరోడ్డు వద్ద ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఎన్ టి ఆర్ ఆశయ సాధన కోసం ఆంధ్రా తెలంగాణా రాష్ట్రా ల్లోని ముఖ్యమంత్రులు ప్రత్యేక బాధ్యత వహించి మే 28 జనవరి 18 వ తేది న తేదీల్లో ఎన్టీఆర్ జయంతి వర్ధంతి రోజుల్లో మద్య పాన నిషేధం అమలు చేసే నిర్ణయాలు తీసుకో వాలన్నారు. గుజరాత్ లో 66 ఏళ్లుగా బీహార్ లో పదేళ్లుగా నాగాలాండ్ లో 37 సంవత్సరాలు గా మిజోరం లో అయిదేళ్లు మిన హాయిస్తే 30 ఏళ్లుగా లక్షద్వీప్ లో 47 ఏళ్లుగా సంపూర్ణ మద్యపాన నిషేధం అమలులో ఉండగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణా తెలుగు రాష్ట్రాలు మాత్రం మద్యం అమ్మకాల్లో గణనీయమైన రాబడి పెంచు తున్నాయన్నారు. ఆంధ్రాలో 30 వేల కోట్లు తెలంగా ణలో 40 వేల కోట్లు మద్యం అమ్మకాల ద్వారా ఏటా ఆదాయ వనరులు పొందడం వలన మద్యపానం ని యంత్రణ కరువయ్యి తాగుడు ప్రభావితం మరింత అధికమ య్యిందన్నారు.

యువతకు మద్యం అమ్మకాల జోరుతో బాటుగా బీర్ల అమ్మకాలను 70.29 శాతం మేర భారీ వృద్ధిని నమోదు చేశాయన్నారు. నందమూరి తారకరా మారావు ఉమ్మడి ఆంధ్రాలో గుజరాత్ తరహాలో సంపూర్ణ మద్యపాన నిషేధం కోసం ఎంతో తపన పడ్డారని తూట్లు పొడిచిన పొలిటికల్ మాఫియా వలన అమలు నెరవేరలే దన్నారు. కూటమి ప్రభు త్వంలోని తెదేపా నాయకత్వం కనీసంగా ఎన్ టి ఆర్ జయంతిమే 28వ తేది న వర్ధంతి జనవరి 18 వ తేది న పార్టీ ఆవిర్భావం రోజు మార్చి 29 వ తేది న మద్యపాన నిషేధం అమలుకు తీర్మానం చే యాల న్నారు. మరో భాగస్వామిగా వున్న జనసేన నా యకత్వం అత్యంత ప్రీతిగా స్మరించే నరేంద్ర మోదీ పుట్టిన రోజు సెప్టెంబర్ 17 వ తేది తో బాటుగా దివంగతడొక్కా సీతమ్మ టంగుటూరి ప్రకాశం పంతులు వంగవీటి మోహన రంగా మున్నగు వారి జయంతి రోజులతో బాటుగా ఎన్ టి ఆర్ జయంతి సందర్బంగా నివాళులు అర్పించడం బాధ్యత కాదని తెలుగువారి గౌరవమని రమణరాజు పేర్కొన్నారు






## ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**పి గన్నవరం మే 28 (మనసులో మాట)**

ఘనంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వే డుకలను గురువారం పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ క్యాంపు కార్యాలయం వద్ద ఘనంగా జరిగిందితెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడిఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిస్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుజాతి గొప్పదనా న్ని ప్రపంచ నలుమూలలకూ చాటిచెప్పిన మహానేత స్వర్గీయ నందమూరి తారక రామారావు కు మనందరం నివాళులర్పించ డం గర్వకారణమని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్న తికి ఎన్టీఆర్ ఎంతో కృషి చేశారని, రెండు రూపాయలకే బియ్యం అందించి ప్రతి పేదవాడి ఇంట్లో అన్నం పెట్టిన మహనీయుడని కొనియాడారు. అదేవిధంగా దళిత జాతి ముద్దుబిడ్డ కీర్తిశేషులు జి.ఎం.సి బాలయోగి ని దేశ అత్యున్నత స్థానమైన లోక్‌సభ స్పీ కర్‌గా నిలబెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని పేర్కొన్నారు. చదువుకున్న యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చి అసెంబ్లీకి పంపే దూరదృష్టి నందమూరి తారక రామారావు దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.




## కోటనందూరులో రెండవ రోజు మహానాడు వేడుకలు

- అతిథి గా ఎమ్మెల్యే యనమల దివ్య
- దివంగత ఎన్టీఆర్ కి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే

**కోటనందూరు( మనసులో మాట) మే 28**

కోటనందూరు మండలం లో తెలుగుదేశం పార్టీ మహానాడు వేడుకలు 2వ రోజు ఘనంగా జరిగినవి. తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గాడి రాజబాబు మండల పార్టీ ప్రెసిడెంట్ పోతల సూరిబాబు ల ఆధ్వర్యంలో జరిగిన మహానాడు వేడుకలకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యనమల దివ్య అతిథిగా హాజరయ్యారు.రెండు క్లస్టర్లలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల లు వేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే యనమల దివ్య తెలుగుదేశం పార్టీ మహానాడు శుభాకాంక్షలు తెలియజేసారు. అంతకుముందు పార్టీ శ్రేణులు ఇటీవల వైకాపా నాయకుల చేతిలో హత్యకు గురైన లాలం బంగారయ్య ఆత్మకి శాంతిచేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే దివ్య మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి తెలియ జేసిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఆయన తెలుగుదేశం పార్టీ స్థాపించి అనతి కాలంలోనే అధికారం లోకి వచ్చిన తర్వాత కూడు గూడు గుడ్డ పేద ప్రజలకు ఇచ్చి దేవుడయ్యాడనీ స్త్రీలకు తండ్రి ఆస్తిలో సమాన వాటా కల్పించారని అన్నారు. సంక్షేమం అంటే నందమూరి తారక రామారావు అని అభివృద్ధి అంటే చంద్రబాబునాయుడు అని టెక్నాలజీ అంటే లోకేష్ అని తెలియజేస్తూ స్త్రీ శక్తి ఒక మహాశక్తి అని స్త్రీలకు 33% రిజర్వేషన్లు కల్పించడానికి ఈ మహానాడులో తీర్మానం చేశారని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో పెనుమిచ్చు నాగేశ్వరరావు, అంకంరెడ్డి రమేష్, పెంటకోట భాస్కర్ సత్యనారాయణ, డాక్టర్ వెలగా వెంకటకృష్ణారావు, దంతులూరి చిరంజీవి రాజు, అంకంరెడ్డి బుల్లిబాబు, వాసం నాగేశ్వరరావు, సామినీడి కృష్ణార్జున, షే క్ నవాబ్ జానీ, సుర్ల సావిత్రి సింహాద్రి, గెడ్డం కొండయ్య నాయుడు, వేగి గోపి, పిఎన్ఆర్, మాతిరెడ్డి భాస్కరరావు, యర్రా చిన సత్యనారాయణ, మేడపురెడ్డి జోగిబాబు, భీమిరెడ్డి అప్పలనాయుడు, బోడపాటి సత్యనారాయణ, ఎల్ ఎస్ ఎన్ మూర్తి,కొరుప్రోలు రఘునాథ్ త దితరులు పాల్గొన్నారు.

## కేరళం మాజీ సీఎం నివాసాలపై ఇ.డి. దాడులకు నిరసనగా సిపిఎం ధర్నా

**కాకినాడ (మనసులో మాట) మే 28**

కేరళం మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు పినరయి విజయన్ నివాసాలపై కేంద్ర ప్రభుత్వ ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇ.డి.) దాడులకు నిరసనగా సిపిఎం కాకినాడ నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలె క్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్బంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దువ్వ శేషబాబ్జి, నగర కమిటీ సభ్యుడు కె. సత్తిరాజు లు మాట్లాడుతూ బిజెపి వాషింగ్ మెషిన్ రాజ కీయాలు మాను కోవాలని హితవు పలికారు. బిజెపి అవినీతి, కుంభకోణాల బండారాన్ని బయట పెడుతుంది సి పి ఎం నాయకులు హెచ్చరించారు. మోడీ అధికారం చేపట్టిన 12 ఏళ్ళ కాలంలో ఇ.డి., సిబిఐ, ఎన్.ఐ.ఎ. వంటి రాజ్యాంగ వ్యవస్థలను ప్రతిపక్ష పార్టీల నేతలపై దాడులకు, లొంగదీసు కో వడానికి దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఇతర పార్టీల్లో ఉన్న ప్పుడు అవినీతిపరులు, బిజెపిలో చేరగానే సచ్ఛీలురుగా మారిపోతారా అని ప్రశ్నించారు. బిజెపి ఆగడాలను ఈదేశ ప్రజలు సాగనివ్వరని, వారికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ధర్నా సంఘీభావం తెలిపిన అంబేద్కర్ ఉద్యమ సీనియర్ నేత అయితాబ ప్రజలం తా బిజెపి అప్రజాస్వామిక చర్యలను వ్యతిరేకించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నగర కమిటీ సభ్యులు మలక వెంకటరమణ, నాగాబత్తుల సూర్యనారాయణ, దుంపల ప్రసాద్ లతో పాటు చంద్రమళ్ళ పద్మ, మేడిశెట్టి వెంకటరమణ, ఎం. హరనాథ్, కె. వీరబాబు, అనపర్తి ఏడుకొండలు, కె. చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ విగ్రహానికి ప్రజా సంఘాల ఘన నివాళి

**పిఠాపురం, (మనసులో మాట) మే 28:**



నందమూరి తారకరామారావు జయం తి సందర్భంగా జనవిజ్ఞాన వేదిక, మద్యం మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాట కమిటీ వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఘన నివా ళులర్పించారు. పిఠాపురం బంగారమ్మ రావిచెట్టు వద్ద గల ఎన్టీఆర్ విగ్రహా నికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ నివాళులర్పించిన వారిలో జనవిజ్ఞాన వేదిక మద్యం మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచార కమిటీ ప్రధాన కన్వీనర్ డాక్టర్ ఎన్ సూర్యనారాయణ, వరద వీరభద్రరావు, మిరియాల చంటిబాబు, ఏలేటి నానిబాబు, గండేపల్లి వెంకట సత్యనారాయణ ఇతర ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పసుపు పండుగగా మహానాడు

**తాడేపల్లిగూడెం (మనసులో మాట) మే 28 :**

మహానాడు రెండు రోజులు కార్యక్రమం పసుపు పండుగగా జరిగిందని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జీ అన్నారు. గురువారం తాడేపల్లిగూడెం గొర్రెల సూరన్న కళ్యాణ మండపంలో ఎన్టీఆర్ జయంతి, సీనియర్ కార్యకర్తలకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ చరిత్రకా రుడు తెలుగుదేశం పార్టీ ఏ కార్యక్రమం అప్పగించినా, తూచా తప్పకుండా శ్రీధర్ నిర్వర్తించడం అభినందనీయమన్నారు. భగ వంతుని ఆశీస్సులతో శ్రీధర్ మంచి పదవి పొందాలని ఆకాంక్షిం చారు. టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్ మాట్లా డుతూ టిడిపి శ్రేణులకు పండుగ మహానాడు అని పేర్కొన్నారు. మహానాడు విజయ అందరికి కృషి చేసిన పార్టీ శ్రేణులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. రాష్ట్ర టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పట్నాల రాంపండు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పద్మనాభుని మురళి, శ్రీరాములు విజయల క్ష్మి, నాగేశ్వరరావు, లీలా, లింగంపల్లి స్వాతి, ఎరుబండి సతీష్, హాజీ, కాకర్ల సుభద్ర, చుక్కా కన్నమ నాయుడు, రాంబాబు, కొల్లి రమావతి, బోజంకి శ్రీను, వాసు తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**ఏలూరు, మే, 28(మనసులో మాట)**

తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి డా. నందమూరి తారక రామారావు అని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి డా. నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు గురువారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో కేకును కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ లు ఎన్ .టి. రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ.. ఎన్ .టి. రామారావు ప్రజలకు సుపరిపా



లనను అందించేందుకు పాలనాపరమైన ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. సామజిక పెన్షన్లు, మహిళలకు ఆస్తిలో హక్కు, పేదల ఆరోగ్య భద్రతకు 2 రూపాయలకే కిలో బియ్యం వంటి ఎన్నో పధకాలను తీసుకువచ్చారన్నారు. రాజకీయవేత్తగానే కాక నటుడిగా కూడా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఆయన నటనకు దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారన్నారు. ప్రజలకు మెరుగైన పాలనతో పాటు ప్రజలకు సంతృప్తికరమైన రీతిలో సేవలను అందించేందుకు ప్రాధాన్యతను ఇచ్చేవారన్నారు.దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ పేదలు, రైతుల సంక్షేమానికి డా. నందమూరి తారక రామారావు ఎన్నో కార్యక్రమాలను అమలు చేశారన్నారు. పార్టీని స్థాపించిన 9 నెలల కాలంలోనే అధికారాన్ని చేపట్టి, ముఖ్యమంత్రి పదవి చేపట్టి చరిత్ర సృష్టించారన్నారు.సామజిక పెన్షన్లను అన్న రామారావు గారు 30 రూపాయలతో ప్రవేశపెట్టారని, ఆ పెన్షన్ ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 4 వేల రూపాయలకు తీసువెళ్లారన్నారు. ప్రజల ఆహారభద్రతకు 2 రూపాయలకే కిలో బియ్యం పధకాన్ని ప్రవేశపెట్టారన్నారు. పేదప్రజలకు కూడు, గూడు, నీడ అందిస్తానని వాగ్దానం చేసి అమలు చేసి చూపించారన్నారు.



# కోరమాండల్ ఆస్పత్రి వైద్య సేవలు అత్యంత ప్రశంసనీయం...

- రూ. 20 రూపాయలకే స్పెషలిస్ట్ వైద్య సేవలు అందించడం గొప్ప శుభ పరిణామం
- ఆస్పత్రిలో నూతన లాప్రోస్కోపిక్, ఎండోస్కోపి సేవలను ప్రారంభించిన
- జిల్లా కలెక్టర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్

**కాకినాడ (మనసులో మాట) మే 28**

కాకినాడ జిల్లా కలెక్టర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్ గురువారం ఉదయం కాకినాడ రూరల్ మండలం వాకలపూడి వద్ద ఉన్న కోరమాండల్ ఆస్పత్రిని సందర్శించారు. ఇందులో భాగంగా ఆస్పత్రిలోని ఎమ్.ఆర్.ఐ విభాగాన్ని, ఐ.సి.యు, ఆర్థోపెడిక్, గైనకాలజీ, పీడియాట్రిక్ (చిన్నపిల్లలు), దంత, నేత్ర వైద్య వార్డులను జిల్లా కలెక్టర్ కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన లాప్రోస్కోపిక్, ఎండోస్కోపి విభాగాలను జిల్లా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్కను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన కేవలం ప్రభుత్వంతోనే సాధ్యం కాదని, ఇటువంటి కార్పొరేట్ సంస్థలు ప్రభుత్వంతో భాగస్వామ్యం అయినప్పుడే సంపూర్ణ ఆరోగ్య సమాజం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. కోరమాండల్ సంస్థ గత కొన్ని సంవత్సరాలుగా నిత్యం 500 మందికి, ఏడాదికి సగటున 1.20 లక్షల మందికి పైగా రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇటీవల ఈ ఆస్పత్రిని విస్తరించి, 60 పడకల మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిగా తీర్చిదిద్దడం శుభపరిణామమని కొనియాడారు.

కేవలం రూ.20 రూపాయల కే నామమాత్రపు కన్సల్టేషన్ ఫీజుతో ఎంతమంది స్పెషలిస్ట్ డాక్టర్లనైనా సంప్రదించే సదుపాయం కల్పించడం, దీని ద్వారా రోజుకు 600 నుండి 700 మంది పేద ప్రజలు వైద్య సేవలు పొందడం గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోనే సి.ఎస్.ఆర్ (కార్పొరేట్ సామాజిక బాధ్యత) నిధులను అత్యంత సమర్థవంతంగా, అంకితభావంతో వినియోగిస్తూ వైద్య రంగంలో సరికొత్త




మైలురాయిగా నిలిచిన కోరమాండల్ ఆస్పత్రి యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మార్కెట్ ధరతో పోలిస్తే మూడింట ఒక వంతు ధరకే మందులు, డయాగ్నస్టిక్ పరీక్షలు అందించడం సంతోషకరమన్నారు. మురుగప్ప గ్రూపునకు చెందిన ఎ.ఎమ్.ఎమ్ ఫౌండేషన్ లాభాపేక్ష లేకుండా సామాన్యుడికి చేరువగా ఈ ఆస్పత్రిని నిర్వహించడం అభినందనీయమని, ఈ ఆస్పత్రి విస్తరణ ద్వారా ఇకపై ఏడాదికి సుమారు 5 లక్షల మందికి నాణ్యమైన వైద్యం



అందుతుందని జిల్లా కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోరమాండల్ ఇంటర్నేషనల్ కర్మాగారాన్ని సందర్శించారు. ప్లాంటులోని బర్డ్స్ ప్యారడైజ్ ను ఆయన ఆసక్తిగా తిలకించారు. ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రక్రియ, పనితీరుపై అధికారులు డిజిటల్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టరుకు వివరించారు.

**బాలికలకు ఋతు పరిశుభ్రత కిట్ల పంపిణీ**

నేడు మే 28 ప్రపంచ ఋతు పరిశుభ్రతా దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట హైస్కూల్ బాలికలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఋతు పరిశుభ్రత కిట్లను, స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. మహిళలు, బాలికల ఆరోగ్యం, పరిశుభ్రతపై కోరమాండల్ సంస్థ తీసుకుంటున్న ఇటువంటి సామాజిక బాధ్యతాయుతమైన చర్యలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా కొనియాడారు.

**పర్యావరణ పరిరక్షణకు కోరమండల్ బర్డ్ పారడైజ్ కీలక పాత్ర..**

కోరమండల్ బర్డ్ పారడైజ్ ను సందర్శించిన జిల్లా కలెక్టరు, అక్కడి వాతావరణం, సౌకర్యాలను పరిశీలించి పర్యావరణ పరిరక్షణకు యాజమాన్యం తీసుకుంటున్న చర్యలను అభినందించారు. ఇక్కడకు ఇతర ప్రాంతాల నుంచి వలస పక్షులు రావడం ఆనందంగా ఉందన్నారు. పర్యాటక రంగ అభివృద్ధితో పర్యావరణ పరిరక్షణ ఒక భాగం అని, సహజ వనరులను, ముఖ్యంగా నీటిని పరిరక్షించాలని, ముందు తరాలకు చక్కటి వాతావరణాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**బాలికలతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్**

కోరమండల్ సందర్శనలో భాగంగా జిల్లా కలెక్టర్ బాలికలతో మాట్లాడుతూ పి.వి.సింధూ, ఎర్రాజి జ్యోతి వంటి క్రీడాకారులను స్ఫూర్తిగా తీసు కోవాలని హితవు పలికారు.వ్యాయామం, క్రీడలలో నూటికి నూరు శాతం బాలికలు ఉత్సాహంగా పాల్గొని విజయాలు సాధించాలన్నారు. ప్రతి బాలికా ఐరన్ అధికంగా గల ఖర్జూరము వంటి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. మహిళల ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎమ్.జ్ఞానసుందరం, సీఎంఓ డా.ప్రబోద్ కుమార్, యూనిట్ హెడ్ కె.జగన్నాథమ్ సీనియర్ జీ.ఎమ్. (హెచ్.ఆర్) పి.పద్మనాభం, ఐసీడీఎస్ సీడీపీవో వై. లక్ష్మి, ఎ.జి.ఎమ్. (సి.ఎస్.ఆర్) వంశీకృష్ణ, ఏ.ఓ సి.హెచ్ సురేష్ బాబు, యశోద కృష్ణ, పీఆర్ఓ వి.రవికుమార్, జి.వి.సాయి కృష్ణ ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పుష్కరాల పనులపై అధికారులతో ఎమ్మెల్యే బత్తుల సమీక్ష





- రోడ్డు సర్వేలు వెంటనే ప్రారంభించాలని ఆదేశం

**తూర్పు గోదావరి జిల్లా బ్యూరో (మనసులో మాట), మే 28:**

రాజానగరం నియోజకవర్గంలో రాబోయే పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని రోడ్ల అభివృద్ధి, పటిష్టత పనులపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గురువారం రాజానగరం కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ, అటవీ శాఖ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.పుష్కరాల గ్రాంట్ కింద నియోజకవర్గానికి రెండు దశల్లో భారీగా నిధులు ప్రతిపాదించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మొదటి దశలో రూ. 48 కోట్లు, రెండవ దశలో రూ. 128 కోట్లు. రూ. 3.6 కోట్లతో శ్రీరామపురం పోలీసు క్వార్టర్స్ రోడ్డు అభివృద్ధి, పటిష్టత పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ రహదారి విస్తరణకు కొంత మేర అటవీ భూమిని సేకరించాల్సి ఉన్నందున.. అటవీ శాఖ, ఆర్ అండ్ బీ, రెవెన్యూ, ల్యాండ్ సర్వే అధికారులు వెంటనే జాయింట్ ఇన్‌స్పెక్షన్ (ఉమ్మడి తనిఖీ) నిర్వహించి, సర్వే నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ 'ప్రసాద్' పథకం కింద రూ. 30 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వెల్లడించారు. యాత్రికులు, భక్తుల సౌకర్యార్థం దేవాలయ వీధిని అభివృద్ధి చేస్తామని, ఇందుకు సంబంధించిన రోడ్డు సర్వేను శనివారం లోగా పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులు, సర్వేయర్లను ఆదేశించారు. మొదటి దశ (రూ. 48 కోట్లు ప్రధాన ఎండీఆర్ రోడ్లు)..రూ. 23 కోట్లతో 9.4 కిలోమీటర్ల మేర దివాన్ చెరువు పుణ్యక్షేత్రం రోడ్డు అభివృద్ధి, రూ. 8.10 కోట్లతో 12 కిలో మీటర్ల మేర దివాన్‌చెరువు దోసకాయలపల్లి రోడ్డు (వయా నిడిగట్ల, పాత వెలుగుబంద), రూ. 7.2 కోట్లతో 3.5 కిలో మీటర్ల మేర ఎన్హెచ్ 16 (పాత ఎన్హెచ్ 5) నుంచి 600 మీటర్ల శ్రీకృష్ణపట్నం (వయా పిడింగొయ్యి) రోడ్డు, రూ. 1.8 కోట్లతో దివాన్ చెరువు నరేంద్రపురం (వయా వెలుగుబంద) రోడ్డు, అలాగే రెండవ దశ కింద రూ. 128 కోట్లతో, 143 కిలో మీటర్ల పరిధిలో మొత్తం 19 పనులను ప్రతిపాదించారు. దీనిపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అధికారులకు పలు సూచనలు చేశారు. నందరాడ చీపురుపల్లి చినకొండేపూడి మధ్య వంతెన నిర్మాణం, పాత తుంగపాడు వద్ద స్లాబ్ కల్వర్టు నిర్మాణం, భూపాలపట్నం కలవచర్ల రోడ్డులోని త్రిమూర్తులు టెంపుల్ సెంటర్ వద్ద కల్వర్టు నిర్మాణం చేపట్టనున్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడు తుని పర్యటన షెడ్యూల్ విడుదల

**తుని (మనసులో మాట) మే 28**



జూన్ 1వ తేదీన కాకినాడ జిల్లా, తుని మండలం, ఎన్ చామవరం గ్రామంలో సీఎం చంద్రబాబునాయుడు పర్యటించనున్నారు.సీఎం పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ అధికారికంగా విడుదలైంది. జూన్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన నివాసం ఉండవల్లి నుంచి హెలికాప్టర్లో కాకినాడ జిల్లా, తుని మండలం, ఎన్ చామవరం గ్రామానికి బయలుదేరుతారు. ఉదయం 10:50 నిమిషాలకి ఎన్ చామవరం గ్రామ సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ నాయకులు, ముఖ్య అధికారులు చంద్రబాబుకు స్వాగతం పలుకుతారు.. ఉదయం గం10:55కు చంద్రబాబు హెలిప్యాడ్ వద్ద నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 11 గంటలకు ఎన్ చామవరం గ్రామానికి చేరుకుని అక్కడ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రజావేదిక వద్దకు చేరుకుంటారు. 11 గంటల నుంచి 12.40 వరకు చంద్రబాబు ప్రజా వేదిక వద్ద ప్రజలతో మమేకమవుతారు. ప్రజా సమస్యలను తెలుసుకుంటారు. 12:45 నుంచి 2:00 గంటల వరకు భోజనం, విశ్రాంతి అనంతరం 2:00 గంటలకు సీఎం చంద్రబాబు తిరిగి రోడ్డు మార్గాన చామవరం గ్రామానికి చేరుకుంటారు. 2:10 నుంచి 2:35 వరకు చంద్రబాబు గ్రామంలో పలువురు ఇళ్లకి స్వయంగా వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తారు. 2:40 నుంచి సాయంత్రం 4:10 వరకు చంద్రబాబు పార్టీ శ్రేణుల సమావేశంలో పాల్గొంటారు.సాయంత్రం 4:10కి చామవరం నుంచి బయలుదేరి రోడ్డు మార్గాన 4:15కి తిరిగి హెలిప్యాడ్ ప్రాంతానికి చేరుకుంటారు.సాయంత్రం 4:25 కి సీఎం చంద్రబాబు హెలికాప్టర్లో బయలుదేరి సాయంత్రం 5:15కి ఉండవల్లి లో ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుని నివాసానికి వెళతారు.

## మహిళలపై దాడులు జరుగుతున్నా.. పట్టించుకోని కూటమి ప్రభుత్వం

- ఏ ఐ టీ యు సి ఆరోపణ

**కాకినాడ ( మనసులో మాట ) మే28**




కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని,మహిళలపై దాడులు జరుగుతున్న పట్టించుకోవడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ విమర్శించారు. ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో కే.వీ రామయ్య అధ్యక్షతన గురువారం ఉదయం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి జిజిహెచ్ మెయిన్ గేటు వద్ద మహిళలపై జరుగుతున్న దాడులపై నిరసన ధర్నా జరిగింది. ఈ ధర్నాకు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాకముందు మహిళా శ్రేయస్సు కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తామని, మహిళా అభ్యున్నతికి కృషి చేస్తున్న పార్టీ కూటమి ప్రభుత్వాన్ని గొప్ప గొప్ప మాటల చెప్పారు. కానీ పేరు గొప్ప ఊరు దిబ్బ చందంగా కనబడుతుందని మహిళలపై దాడులు జరుగుతున్న కూటమి ప్రభుత్వం పట్టించు కోవడం లేదని దీనికి ఉదాహరణ మార్చి 6 వ తేదీన ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి జీజీహెచ్ లో విధులు నిర్వహిస్తున్న మహిళా, సెక్యూరిటీ గార్డ్స్ ను కులం పేరుతో దూషించి రామలక్ష్మి, కాటూరి రాజులపై జి జి హెచ్ ఆసుపత్రిలో పనిచేస్తున్న సేరు దుర్గ, ఆర్ఎంసి లో పనిచేస్తున్న తన చెల్లి సేరు శివ గంగా, వారి కుమారులు కొంతమంది రౌడీలను తీసుకొచ్చి దాడి చేయించడం జరిగిందన్నారు . దాడి చేయించి ఏమీ ఎరగనట్టు దీక్షలు చేయడం సిగ్గుచేటుగా వర్ణించారు. ఈ దాడి జరిగి సుమారు మూడు నెలలు కావస్తున్న ఇప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని, దాడి చేసిన వారికి కొమ్ము కాస్తున్నారని ఆయన ఆరోపించారు .

ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో పేద ప్రజలకు సర్వీస్ చేయడంలో సెక్యూరిటీ గార్డ్స్ కీలక పాత్ర వహిస్తున్నారని అటువంటి సెక్యూరిటీ గార్డ్స్ పై దాడి జరిగిన సంఘటనపై ఆసుపత్రి సూపర్డెంట్ గాని, ఆసుపత్రిలో స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న డిప్యూటీ కలెక్టర్ గాని, శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ కాంట్రాక్టర్ గాని ఇప్పటి వరకు పట్టించు కోవడం లేదని మహిళలపై అధికారులు చులకన భావంతో జాతిని కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. జరిగిన సంఘటనకేసు విషం పై ఇప్పటి వరకు ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకోలేదని మహిళా సమస్యలు పట్టించు కోవడంలేదని, కేసును నీరుగాచే విధంగా వ్యవహరిస్తున్నారని దీని పై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి జిజిహెచ్ లో మార్చి 6 జరిగిన మహిళా సెక్యూరిటీ గార్డ్స్ రామలక్ష్మి కాటూరి రాజులపై కేసును పూర్తిస్థాయిలో విచారణ పూర్తి చేసి తక్షణమే దోషులను అరెస్టు చేసి వారికి న్యాయం చేయాలని, దాడికి గురైన వారిని విధులు నిలుపుదల చేసి దాడి చేసిన వారిని విధుల్లోకి తీసుకోవడం ఇది కేవలం రాజకీయ కుట్రని, మహిళా సెక్యూరిటీ గార్డ్స్ ను బలంగా కొట్టడంతో ఇప్పటికీ తీరధర ఇబ్బందులకు గురవుతుందని, దోషులను తక్షణమే అరెస్టు చెయ్యకపోతే జిజిహెచ్ సెక్యూరిటీ గార్డ్స్ ఆధ్వర్యంలో దఫా దఫా లా ఉద్యమ నిరసనలు నిర్వహిస్తామని ప్రసాద్ అన్నారు. అనంతరం ఆసుపత్రి సూపరిండెంట్ కి, శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ కాంట్రాక్టర్ వారికి వినతిపత్రం అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్. అనిల్ కుమార్, మధు, కాటూరి రాజు, రామలక్ష్మి, రమణమ్మ, జాన్ బాబు, శ్రీవల్లి, ప్రశాంతి, బొడ్డు రేవతి, తదితరులు పాల్గొన్నారు.



## గోవాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పిఠాపురం ఆర్చర్లు

- జాతీయస్థాయి ఆర్చరీ పోటీలలో మూడు కాంస్య పతకాలు కైవసం

**పిఠాపురం, (మనసులో మాట) మే 28:**

గోవాలో జరిగిన జాతీయస్థాయి ఆర్చరీ పోటీలలో పిఠాపురం పట్టణానికి చెందిన క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి మూడు పతకాలను కైవసం చేసుకున్నారు. ఈ నెల 24 నుండి 26వ తేదీ వరకు గోవాలో నిర్వహించిన మొదటి ఆలిండియా ఓపెన్ ఇండోర్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ పోటీలలో పిఠాపురం ఆర్చర్లు రాణించారని ప్రధాన కోచ్ పి లక్ష్మణరావు, అసిస్టెంట్ కోచ్ పి కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాతీయస్థాయి పోటీల ఇండియన్ రౌండ్ విభాగంలో పిఠాపురం కేంద్రానికి చెందిన క్రీడాకారులు కె సంపత్ జై, సిహెచ్ అశ్విన్, సిహెచ్ హనీత్ రతన్ అత్యుత్తమ ప్రతిభను కనబరిచి దేశస్థాయిలో కాంస్య పతకాలను సొంతం చేసుకున్నారు. జాతీయస్థాయిలో పతకాలు సాధించి పిఠాపురం నియోజకవర్గానికి మంచి గుర్తింపు తెచ్చిన ముగ్గురు క్రీడాకారులను, వారికి శిక్షణ ఇచ్చిన కోచ్‌లను పలువురు క్రీడా అభిమానులు, స్థానిక ప్రజా సంఘాల నాయకులు పట్టణ ప్రముఖులు ఘనంగా అభినందించారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ఎన్టీఆర్ కు ఘన నివాళి

**కాకినాడ (మనసులో మాట) మే 28**

కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయం లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహానటుడు నందమూరి తారక రామారావు 103 వ జయంతి వేడుకలను ఘనంగా గురువారం నిర్వహించారు. జిల్లా ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ ఎస్. శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా హాజరై, ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్, రాజకీయ, సినీ రంగాలలో సృష్టించిన చరిత్ర, ప్రజాసేవ పట్ల ఆయనకున్న నిబద్ధత అందరికీ స్ఫూర్తిదాయకమని, తెలుగు జాతి గర్వించ దగ్గ మహనీయుడని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ ఎస్పీ డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ, ఏఆర్ డీఎస్పీ వి.జి. శ్రీహరి రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పోలీసు సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

మనసులో మాట

# కే టాక్స్ పేరుతో కాకినాడలో టీడీపీ నేతల దోపిడీ?!




- **93 లక్షల టెండర్లో 50 లక్షల రూపాయలు గోల్మాల్**
- **వైసీపీ నేతలు మళ్ళా కిషోర్, చెక్క చక్రవర్తి,వాసిరెడ్డి చిన్ని,పృద్వి లు ఆరోపణ**

**కాకినాడ (మనసులో మాట) మే 28**

రాష్ట్రం లో ఎక్కడా లేని టాక్స్ విధానం లో కాకినాడ నగరంలో కే టాక్స్ పేరుతో టీడీపీ నేతలు అమలు చేస్తున్నారని వై సి పి నేతలు గురువారం ఆరోపించారు.అలాగే చిన్న క్రీడా మైదానం చదును చేయడానికి సంబంధించిన టెండర్లో 93 లక్షల రూపాయల్లో 50 లక్షల రూపాయలు గోల్మాల్ జరిగిందని నగరానికి చెందిన వైసీపీ నేత మళ్ళ కిషోర్ ఆరోపించారు . ఈ గోల్మాల్ సొమ్ము, ఈ టాక్స్ల సొమ్మంతా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు)కి వెళుతుందని పరోక్షంగా ఆయన విమర్శించారు. గురువారం కాకినాడ శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారి ఆలయ వద్ద ఉన్న నగర వైసీపీ కార్యాలయం లో వైసీపీకి చెందిన స్థానిక నేతలు కాకినాడలో టీడీపీ వారు చేస్తున్న అక్రమాలు, కే ట్యాక్స్ వంటి అమలు తీరుని వివరించారు.

ఈ సందర్భంగా కాకినాడ నగర పాలక మాజీ కార్పొరేటర్, వైసీపీ నేత మళ్ళా కిషోర్ మాట్లాడుతూ సిటీ ఎమ్మెల్యేకు నెలకు ఒక కోటి 14 లక్షలు రూపంలో అవినీతి సొమ్ము వచ్చి చేరుతుందని తెలిపారు . కాకినాడ నగరం లో ఉన్న బ్రాందీ షాపుల ద్వారా ప్రతి బాటిల్ పైన పది రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని, అలాగే ఆశీలు పాట ద్వారా కే టాక్స్, రేషన్ బియ్యం కొనుగోలు, జూదం నెంబర్ గేమ్లను ఆడించడం, సరుకు రవాణా చేసే బార్జీ ఉచితంగా చేసే రెవెన్యూ వసూళ్లు లక్ష రూపాయలను అదనంగా వసూలు చేస్తున్నారని కిషోర్ చెప్పారు. జగన్నాధపురం లోని ఎం.ఎస్. ఎన్ చారిటీస్ క్రీడా స్థలం తమ హయాంలో ఉచితంగా చదును చేసామని అన్నారు. అందులో మట్టి విషయంలో పాత ఇంటికి సంబంధించి మట్టితో అక్కడ ప్లాస్టిక్ కవర్లు వచ్చా యన్నారు. అంతేగాని ఆ మట్టి చెత్తా చెదారాలకు సంబంధించింది కాదని స్పష్టం చేశారు.దీనిపై తమ స్థానిక నాయకులు అప్పటి ఎమ్మెల్యే దృష్టికి తేగ తన సొంత నిధులతో అభివృద్ధి చేస్తానని చెప్పారని ఈలోగా ఎన్నికలు రావడంతో అది చేయలేక పోయామన్నారు. అలా ఉచితంగా చదును చేయాల్సిన క్రీడా మైదానం కు టెండర్ పిలిపించడం 93 లక్షల గాను అందులో 50 లక్షలు అవినీతి చేతులు మారాయి అని ఆయన చెప్పారు. ఈ సొమ్మంతా ఎమ్మెల్యే కె చేరిందని పరోక్షం గా వివరించారు. ఇక జగన్నాధపురం చిన్న మార్కెట్ మార్కెట్లో తాను కొన్ని దుకాణాలు తీసుకున్నానని వాటిని తన అనుచరులకి ఇచ్చి వ్యాపారం సాగిస్తున్నామంటూ అవగాహన లేకుండా తనపై అక్కడ స్థానిక నేతలు మాట్లాడుతున్నారన్నారు. వారిలో ఐదు దుకాణాలు వివిధ కారణాలు చేత చనిపోయిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకి ఇచ్చి వారిని ఆదుకున్నట్లు కిషోర్ చెప్పారు. తనపైన, అప్పటి వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడి పైన ఆధారాలు లేని ఆరోపణలు చేసి అభాసుపాలు అవ్వవద్దంటూ స్థానిక టీడీపీ నాయకులకు కిషోర్ హితబోధ చేశారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు చక్క చక్రవర్తి, వాసిరెడ్డి చిన్ని, పృధ్వీ తదితరులు పాల్గొన్నారు

# కాట్రావులపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి





**జగ్గంపేట,(మనసులో మాట) మే 28**

జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారకరామారావు 103వ జయంతి వేడుకలను గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాట్రావులపల్లి టీడీపీ అధ్యక్షుడు మునిరెడ్డి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మునిరెడ్డి నాగేశ్వరరావు మాట్లాడుతూ, "పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం టీడీపీని స్థాపించి అతి తక్కువ కాలంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన యుగపురుషుడు ఎన్టీఆర్. సామాన్యుడికి రాజకీయ అవకాశాలు కల్పించడం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు వంటి చరిత్రాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఆయన ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ నాయకత్వంలో మనమంతా ముందుకు తీసుకెళ్లాలి" అని పిలుపునిచ్చారు.అనంతరం జగ్గంపేట క్షత్రియ పరిషత్లో జరుగుతున్న డిజిటల్ మహానాడుకు భారీ బైక్ ర్యాలీగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో సుంకర సీతారామయ్య, కంటే రామారావు, బిక్కిన బాబి, ఏలేటి సత్తిబాబు, వేలేటి ప్రసాద్, శివకోటి బాబ్జి, మారిన శ్రీను, మారిన చిన్న, పేన్నాడ నారాయణరావు,పెన్నాడ ప్రసాద్, కొప్పిరెడ్డి శ్రీను,నూనే రామకృష్ణ, కంటే దొరబాబు, రొయ్య రాంబాబు, లంక సత్తిబాబు, రాయి శ్రీను,బుర్ర చిట్టిబాబు, కంకుపాటి రాజు, పుల్ల చక్కర్రావు, మిరియాల బుజ్జి, యర్రంశెట్టి రాజు,వెన్న రాంబాబు, పప్పు గణేష్, సూరిమిల్లి సత్తిబాబు, పోలినాటి యజ్ఞశాస్త్రి మింగి చంద్రరావు, నేతి వెంకట రాయుడు, కారిచర్ల సత్తిబాబు, మద్దూరి శ్రీను, కందుల శ్రీను, షేక్ మొగలావళి, రాయుడు శివ బాబు, రాయుడు శ్రీనివాస్, సప్ప దొరబాబు, కుప్పాల కాశి, సప్ప శ్రీను, కానేటి ప్రసాద్, జ్యోతుల రామకృష్ణ, చవాకుల జీయన్న, జోగాడ భీముడు, పోతుల త్రిమూర్తులు, రాజాబత్తుల లక్ష్మీనారాయణ, పోతుల అబ్బాయి, మూతిన అబ్బు, కర్రీ బాబ్జి, కూచిపూడి నాగేష్, చవాకు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెర్లమూడి లో పాతిపెట్టిన మహిళ శవం వెలికితీత



**నూజివీడు (మనసులో మాట ) మే 28:**

నూజివీడు మండల పరిధిలోని పల్లెర్లమూడి గ్రామంలో గల పట్టిసీమ కాలువ సమీపంలో వివాహిత హత్య కేసు గురువారం తీవ్ర కలకలం సృష్టించింది. వివరాలలోకి వెళితే...బాకీ తీర్చలేదనే నిపంతో వివాహితను హత్య చేసిన ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఏలూరు, నూజివీడు డిఎస్పీ లు శ్రావణ్ కుమార్,కేవీవీఎన్ వి ప్రసాద్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఏలూరు 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్లూరు శివారు శౌరిపురంకు చెందిన వివాహిత వైశాలి (34) గత నెల 18 వ తేదీ నుంచి కనిపించకుండా పోయింది. వివాహిత మిస్సింగ్ కు సంబంధించి ఏలూరు నగరంలోని 3 టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. అప్పటి నుంచి ఆమె ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఎంతగా గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ మిస్ అయిన మహిళ ఆచూకీ లభించకపోవడంతో, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఆమె ఆచూకీ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మిస్సయిన వివాహిత కు చెందిన ఫోన్ కొన్ని ప్రాంతాల్లో పని చేస్తున్నట్లు గుర్తించి, ఫోన్ కాల్స్ పై నిఘా పెట్టి పరిశీలించారు. వివాహిత నివాసముంటున్న అదే గ్రామానికి చెందిన ఫ్రాన్సిస్ శౌరి కాల్స్ మహిళ ఫోన్ లో తరచుగా కనిపించాయి. అతనిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టగా, కొన్ని విషయాలు రాబట్ట కలిగారు.వైశాలి తనకు బాకీ ఉన్న నేపథ్యంలో ఎన్నిసార్లు అడిగినప్పటికీ బకాయి తీర్చకపోవడంతో నూజివీడు మండలం పల్లెర్లమూడి గ్రామ శివారులో పట్టిసీమ కెనాల్ ప్రాంతానికి రప్పించి, హత్య చేసి పాతిపెట్టినట్లు ఫ్రాన్సిస్ సౌరీ వెల్లడించడం జరిగింది. పాతిపెట్టబడిన శవాన్ని పోలీసు బృందాలు, గ్రామస్తులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో గురువారం వెలికి తీసి, పంచనామా నిర్వహించారు. పూర్తి విచారణ అనంతరం సమగ్ర వివరాలు తెలుపుతామని డిఎస్పీ లు చెప్పారు. ఏలూరు 3 టౌన్ సి ఐ కోటేశ్వరరావు, నూజివీడు రూరల్ సిఐ ఐ.వి నాగేంద్ర కుమార్, రూరల్ ఎస్సై జ్యోతి బసు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేరళ మాజీ సీఎం విజయన్ పై ఈడీ దాడుల వెనక కేంద్రం కుట్ర




**నూజివీడు (మనసులో మాట) మే 28:**

నూజివీడు పట్టణంలోని చిన్న గాంధీ బొమ్మ సెంటర్లో సీపీఎం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఆందోళన చేపట్టారు. సీపీఎం నియోజకవర్గ కార్యదర్శి జీ రాజు మాట్లాడుతూ కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ పినరై విజయన్ పై ఈడీ దాడులు చేయడాన్ని ఖండించారు. మచ్చలేని ముఖ్యమంత్రిగా అభివృద్ధి, క్షేమమే ధ్యేయంగా పరిపాలన అందించిన ఘనత విజయన్ కు దక్కుతుందన్నారు. ప్రజాభిమానాన్ని చూసి ఓర్వలేక కేంద్రం కుట్ర పన్నిందన్నారు.

# రాజకీయాల కు సరికొత్త అర్థం చెప్పిన నందమూరి





- **ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**

**కాకినాడ (మనసులో మాట) మే 28**

భారత దేశ రాజకీయ చరిత్రలో రాజకీయాల కు సరికొత్త అర్థం చెప్పిన మహ నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు ని, ప్రజాసేవ ధ్యేయంగా సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లి ముఖ్య మంత్రి పీఠాన్ని అధిరోహించిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు ని కాకినాడ సిటీ శాసన సభ్యుడు వనమాడి కొండబాబు అన్నారు . గురువారం నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆధ్వర్యం లో నందమూరి బసవతారక రామారావు బస్ షెల్టర్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కాకినాడ నందు పెద్ద ఎత్తున పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో శాసనసభ్యుడు వనమాడి కొండబాబు, సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్ర రావు పేదలకు భోజనాన్ని స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ దేశ రాజకీయ చరిత్రలో రాజకీయాలకు సరికొత్త అధ్యాయము తెర లేపి తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానీయుడు అన్న ఎన్టీఆర్ అన్నారు. ఆయన ఆశయం కొరకు, వారి అడుగు జాడల్లో నేడు ప్రతి ఒక్కరు పయనించాలని ఆయన కోరారు. సీనియర్ నాయకులు చిక్కాల రామ చంద్రరావు మాట్లాడుతూ ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలి అనేది అన్న ఎన్టీఆర్ ఆశయం మన్నారు. అదే బాటలో నేడు తెలుగుదేశం పార్టీ పాలన అందించడం జరుగుతుందిని ఆయన చెప్పారు . ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, ఎండీ ఆన్సర్, గెడ్డం పూర్ణ చంద్రశేఖర్, అశ్రీఫ్ ఆలీ, దొరబాబు, చిట్టిబాబు, సేరు నాగార్జున, బాబి, తదితరులు పాల్గున్నారు

# కడియాల లక్ష్మణరావు హఠాన్మరణం

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 28:**



యాదవ సామాజిక వర్గ ప్రముఖుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, అన్నవరం దేవస్థానం మాజీ పాలక మండలి సభ్యుడు కడియాల లక్ష్మణరావు (54) గురువారం ఉదయం హఠాన్మరణం చెందారు. ఈయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సమాచారం తెలిసిన వెంటనే మాజీ ఎంపీ మార్గాని భరత్, మార్గాని నాగేశ్వరరావులు లక్ష్మణరావు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం నగర కమిటీ సభ్యులు బొట్టా వీరబాబు, జానా కేశవ, నొడగల సుధా, ప్రసాదుల హరినాథ్, కరగాని వేణు, తురాల శ్రీనివాస్ యాదవ్, ఇన్నీసుపేట యాదవుల రామాలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బూర శేషు, బూర దర్గా ఆంజనేయరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్గాని సురేష్, రేగుళ్ళ బాల శ్రీధర్, లక్ష్మణరావు స్నేహితులు, బంధువులు లక్ష్మణరావు భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇన్నీసు పేట కైలాస భూమిలో గురువారం సాయంత్రం అంత్యక్రియలు పూర్తయ్యాయి.

## రౌతులపూడి లో ఘనంగా ఈదుల్ అదః (బక్రీద్) పండుగ



**రౌతులపూడి(మనసులో మాట) మే 28:**

ముస్లింల ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే ఈద్‌ఉల్‌అధాహా బక్రీద్ పండుగ రౌతులపూడి మదీనా మజీద్ నందు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముందుగా ఈమామ్ ఆఫీస్ నాసిర్ పండుగ ప్రత్యేక నమాజును చదివించి అనంతరం ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం ఒకరికి ఒకరిని ఆ లింగరం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మసీద్ కమిటీ సభ్యులు షేక్ సల్మాన్ మాట్లాడుతూ త్యాగాలకు ప్రతీక ఈ బక్రీద్ పండుగ అని ఈ పండుగ సందర్భంగా పేదవారకు మేక గొర్రె ఒంటె కుర్బానీ ఇచ్చి దాని మాంసమును పంచి పెడతారాని సల్మాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మదీనా మజీద్ కమిటీ సభ్యులు షేక్ హుస్సేన్, షేక్ సర్దార్, షేక్ తాను షావలి, షేక్ హుజైఫా, షేక్ మున్న మరియు ముస్లిం భక్తులు పాల్గొన్నారు.

# గోకవరంలో భక్తిశ్రద్ధలతో బక్రీదు వేడుకలు





- **జామియా మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు**

**గోకవరం (మనసులో మాట), మే 28 :**

మండల కేంద్రం గోకవరం విద్యుత్ సబ్స్టేషన్ సమీపంలో ఉన్న జామియా మసీదులో బక్రీద్ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక నమాజ్ కు చుట్టుపక్కల గ్రామాల నుండి ముస్లిం సోదరులు హాజరై బక్రీద్ నమాజును ఆచరించారు. ఈ సందర్భంగా జామియా మసీద్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు అలింగం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మసీద్ మౌలానా మాట్లాడుతూ పవిత్రమైన బక్రీద్ (ఈద్ ఉల్‌అధా) పండుగ త్యాగానికి ప్రతీక అని దేవుని (అల్లాహ్) ఆజ్ఞ మేరకు ఇబ్రహీం ప్రవక్త త్యాగనివిశ్వాసాన్ని స్మరిస్తూ ఈ వేడుకలను జరుపుకోవడం జరుగుతుందన్నారు

# టీడీపీ నేతలను సత్కరించిన తమ్ముళ్లు



**గోకవరం (మనసులో మాట), మే 28 :**

టిడిపి ఆవిర్భావ నుండి ఇప్పటివరకు పార్టీ బలోపేతానికి కృషిచేసిన టిడిపి సీనియర్ నాయకులను గోకవరం క్లస్టర్ 1 ఇంచార్జ్, టిడిపి ప్రధాన కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ హాలోనెన్ (కన్నబాబు) ఘనంగా సన్మానించారు. 44వ మహానాడు కార్యక్రమంలో భాగంగా గోకవరం మండలం కృష్ణుని పాలెం గోపి కృష్ణ ఫంక్షన్ హాల్ లో గోకవరం, కృష్ణుని పాలెం, తంటికొండ,గాదెలపాలెం ఇటికాయలపల్లి, గోపాలపురం, ఆర్ అండ్ ఆర్ కాలనీ టిడిపి నాయకుల సమక్షంలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ సీనియర్లను సన్మానించుకోవడమంటే అన్నలను తమ్ముళ్లు సన్మానించుకున్నట్టుగా భావించాలని కన్నబాబు అన్నారు. ఎన్నో సంక్షోభాలను తట్టుకొని టిడిపి పార్టీ బలంగా నిలబడగలిగిందంటే బలమైన కార్యకర్తలు వెన్నుదన్నుగా నిలవడమేనని కన్నబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, నియోజవర్గ స్థాయి, మండల స్థాయి నాయకులు ,ప్రజలు పాల్గొన్నారు

# పథకం ప్రకారమే మహిళా హత్య

**నూజివీడు (మనసులో మాట) మే 28:**

నూజివీడు మండలం పల్లెర్లమూడి గ్రామం లో గురువారం వెలికి తీసిన మృతదేహం ఏలూరు సమీపంలోని వట్లూరు శివారు సౌరి పురంకు చెందిన వైశాలిగా గుర్తించినట్లు ఏలూరు డి.ఎస్.పి పి శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు. సంఘటన స్థలంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ సౌరిపురంకు చెందిన ఫ్రాన్సిస్ సౌరీ అనే వ్యక్తి మహిళను నమ్మించి ముందుగా వేసుకున్న పథకం ప్రకారం హత్య చేసినట్లు విచారణలో తేలింది అన్నారు. మరిన్ని వివరాలు లోతైన విచారణలో వెల్లడి కానున్నట్లు వివరించారు. ఈ కేసును అన్ని కోణాలలో దర్యాప్తు ముమ్మరం చేశామన్నారు. నూజివీడు డిఎస్పి కే వివి ఎన్ వి ప్రసాద్, నూజివీడు రూరల్ సీఐ ఐ వి నాగేంద్ర కుమార్, నూజివీడు రూరల్ ఎస్సై జ్యోతి బసు, సిబ్బంది పాల్గొన్నారు.

మనసులోమాట

# డిజిటల్ పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ నిరంతర ప్రక్రియ: జేసీ

**అమలాపురం( మనసులోమాట) మే 28:**

రీసర్వే ప్రక్రియ ను నిరంతరం ఆన్‌లైన్ చేస్తూ డిజిటల్ పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని జేసీ వైఖోమ్ నిధియా దేవి తాహసిల్దారులను ఆదేశించారు. స్థాని కలెక్టరేట్ నందు తాహసిల్దారులతో సమావేశం నిర్వహించి రీ సర్వే పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నాలుగు దశల్లో నిర్వహించిన భూ రీసర్వే ప్రగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ లో నమోదు చేస్తూ, ఈకేవైసీ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నిధియా దేవి రెవెన్యూ అధికారులను ఆదేశించారు..రాజముద్రతో కూడిన డిజిటలైజ్డ్ పట్టాదారు పాస్ పుస్తకాల హక్కు పత్రాలను రైతులకు త్వరితగతిన పంపిణీ చేయాలని స్పష్టం చేశారు.



ఈ సందర్భంగా డ్రాఫ్ట్ పట్టాదారు పాస్ పుస్తకాలు, బేస్డ్ డ్రాఫ్ట్ ఆర్వోఆర్‌లు, ఫైనల్ ఆర్వోఆర్‌లు, సబ్‌డివిజన్ రిక్వైర్మెంట్ అండ్ మ్యూటేషన్లు, పాస్ పుస్తకాల పంపిణీ ఐదో దశ గ్రౌండ్ ట్రూతింగ్ అంశాల పురోగతిపై ఆమె నిశితంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు అంకి తభావంతో పనిచేయాలన్నారు.ప్రభుత్వ ప్రాధాన్యతా అంశాలలో ఒకటైన రెవెన్యూ సేవల పట్ల అధికారులు అంకితభావం, చిత్తశుద్ధి,తో పనిచేసి, ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంపొందించాలన్నారు.భావి తరాలకు ఎటువంటి తగాదాలు లేని వివాదరహిత భూములను అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ రీసర్వే ప్రక్రియను అత్యంత ప్రతి ష్టాత్మకంగా చేపట్టిందన్నారు తహశీల్దార్లు నిర్దేశిత కాలపరిమితిలోగా నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలన్నారు.లబ్ధిదారుల ఈ కేవైసీ ప్రక్రియను వంద శాతం పూర్తి చేసి, పంపిణీకి సిద్ధంగా ఉన్న హక్కు పత్రా లను లబ్ధిదారులకు అందజేయాలన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వి. సుబ్బారావు, ఆర్డీవోలు జి. మమ్మీ, ఎ. భాగ్యవతి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు ఎ. ప్రభాకర్, యామినీ దేవి జిల్లాలోని తహశీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

---

# తణుకులో ఘనంగా మహానాడు



**తణుకు (మనసులో మాట) మే, 28:**

తణుకు నియోజకవర్గంలో మహానాడు కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తోంది. వర్చువల్ విధానంలో నియోజకవర్గంలోని 10 క్లస్టర్ల పరిధిలో మహానాడు వీక్షించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

ఆయా క్లస్టర్ల పరిధిలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు సమీప గ్రామాల నుంచి కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గ్రామాల్లోని కళ్యాణ మండపాలు, ఫంక్షన్ హాల్స్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ స్క్రీన్ల ద్వారా మహానాడు ప్రసంగాలను వీక్షించారు. ముందుగా నియమించిన క్లస్టర్ ఇన్‌చార్జీలు సమన్వయంతో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ స్పందన పార్టీ పట్ల కార్యకర్తల నిబద్ధతకు, అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తోంది.

తణుకు పట్టణంలోని వీకే కన్వెన్షన్ హాల్, కాపు కళ్యాణ మండపంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. ఆయన రాకతో పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం వ్యక్తమైంది. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఈ వేడుకల్లో స్వయంగా పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు ఆద్యుడు నందమూరి తారక రామారావు

- **సమాజమే దేవాలయం, పేద ప్రజలే దేవుళ్ళు అనేది తెదేపా సిద్ధాంతం**
- **మహానాడు వేదికగా కార్యకర్తలను సత్కరించి, పాదాభివందనం తెలిపిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**కొత్తపేట (మనసులో మాట) మే 28**



దేశం గర్వించదగ్గ నాయకుల్లో అన్న నందమూరి తారకరామారావు అగ్రగణ్యులని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం, తెలుగు జాతి అభివృద్ధి కోసం, ప్రజల కోసం నిరంతరం ఆలోచించిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని ప్రశంసించారు. గురువారం అన్న ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా కొత్తపేట బస్టాండ్ సెంటర్లో,వాడపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే బండారు, ఎంపీ హరీష్ కుమార్, టిడిపి జిల్లా అధ్యక్షుడు గుత్తుల సాయి, కార్యదర్శి గంధం పల్లంరాజు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏపీ బీసీ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి క్లస్టర్ 6 కాపు కళ్యాణ మండపంలో జరుగుతున్న డిజిటల్ మహానాడుకు తరలి వెళ్లి హాజరు నమోదు చేయించుకున్నారు.డిజిటల్ మహానాడును వీక్షించారు అనంతరం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ కార్యకర్తలు, పార్టీ కోసం అంకిత భావంతో పనిచేసే మహిళా కార్యకర్తలను గౌరవించమని వారిని సత్కరించుకునే కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా, సంతోషంగా ఉందన్నారు.మహానాడుకి వచ్చిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులకు స్వయంగా భోజనం వడ్డించారు.సమాజమే దేవాలయం, పేద ప్రజలే దేవుళ్ళు అనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమన్నారు. కార్యకర్త అధినేత అనేది తెలుగుదేశం పార్టీ విధానమన్నారు. 44 సంవత్సరాలుగా పార్టీ గెలుపు, ఓటములు, అందుకు అంకితభావం కలిగిన కార్యకర్తలే కారణమన్నారు. తెలుగుదేశం పార్టీ బలం, బలగం కార్యకర్తలే అని గుర్తు చేశారు. అనేక సంక్షోభాలు చూసిన తెలుగుదేశం పార్టీ సంక్షోభాలను సైతం అవకాశాలుగా మార్చుకుని ముందుకు వెళ్లడం, అధికారంలో ఉన్నా, లేకపోయినా ప్రజల కోసం పనిచేయటం వల్లనే తెలుగుదేశం పార్టీకి ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తూ ఉంటారన్నారు. అందుకే 2024 ఎన్నికల్లో రికార్డు మెజారిటీలతో చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో విజయాలు సాధించడం జరిగిందన్నారు. 56,479 ఓట్ల మెజారిటీతో కొత్తపేట నియోజకవర్గ చరిత్ర ను తనను నాలుగవసారి శాసనసభ్యునిగా గెలిపించిన కార్యకర్తల రుణం తీర్చుకోలేనిదని భావోద్వేగానికి లోనయ్యారు. కార్యకర్తలందరికీ పాదాభివందనం చేస్తున్నానన్నారు. సుశిక్షితులైన కార్యకర్తలు ఉండటమే తెలుగుదేశం పార్టీకి శ్రీరామరక్ష అన్నారు. కార్యకర్తలే కొండంత అండగా నిలవడమే తెదేపా బలమన్నారు. కార్యకర్తలు అందరూ గర్విస్తూ నియోజకవర్గ అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి చేదోడుగా నిలవాలని పిలుపునిచ్చారు. కస్టర్ 6 లో పదిమంది కార్యకర్తలు సత్కరించి వారికి మేమంటూను అందజేసి. సత్కారం పొందిన కార్యకర్తలందరికీ అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆలమూరు మండలం క్లస్టర్ 9,10 మరియు ఆత్రేయపురంమండలం క్లస్టర్ 1 లో జరిగిన మహానాడు కార్యక్రమంలో అయన పాల్గొన్నారు.

---

# రామచంద్రాపురంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

- **అర్హులకు ఉచితం గా కళ్ళజోళ్ళు పంపిణీ చేసిన రమేష్**

**కిర్లంపూడి (మనసులో మాట ), మే 28 :**

తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేశ్ ఆధ్వర్యంలో గౌతమీ నేత్రాలయం వైద్య బృందం సహకారంతో కిర్లంపూడి మండలం రామచంద్రాపురం గ్రామ సచివాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.రామచంద్రాపురం, తామరాడ, గోనేడ, సోమవరంపేట, పాలెం గ్రామాలకు చెందిన 500 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించగా, అవసరమైన సుమారు 200 మందికి తుమ్మలపల్లి రమేశ్ తన సొంత ఖర్చులతో ఉచిత కళ్లజోళ్లు పంపిణీ చేశారు.

అలాగే క్యాటరాక్ట్ సమస్యతో బాధపడుతున్న పలువురిని గుర్తించి వారికి ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు వైద్య బృందం తెలిపింది.ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి సాయి గుణశేఖర్, మాదారపు వీరబాబు, గంధం శ్రీను, గంధం వెంకన్న, కొలమూరు బుజ్జి, గుంటముక్కల చిన్న, కొలమూరు భద్ర, రేవూరి శ్రీను, గౌతమీ నేత్రాలయం వైద్య సిబ్బంది,జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో నందీశ్వరునికి అభిషేకం



**తాళ్లరేవు (మనసులో మాట) మే 28:**

మండల పరిధిలోని సుంకరపాలెం గ్రామంలో కొలివె ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి వారి ఆలయంలో త్రయోదశి సందర్భంగా నందీశ్వరునికి భక్తిశ్రద్ధలతో అభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీకంఠం భీమేశ్వర శర్మ బ్రహ్మత్వంలో మెండ అంబిక కుటుంబ సభ్యులచే నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నందీశ్వర స్వామి కీ పూజా కార్యక్రమాలు చేయడం వల్ల జాతకాలలో తెలియని దోషాలు తొలగుతాయని ఆలయ అర్చకులు తెలిపారు. దాతల సహకారంతో ప్రతి నెల ఈ పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## నూతిలో పడి ఇరుక్కుపోయిన అపన్నేద్దు



- **గంట పాటు శ్రమించి బయటకు తీసిన స్థానికులు**

**తాళ్లరేవు (మనసులో మాట) మే 28:**

మండల పరిధిలోని కోరంగి పంచాయతీ సీతారామపురం ప్రధాన రహదారిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చెంతన గల నూతిలో ప్రమాదవశాత్తూ అప్పన్నెద్దు పడిపోయింది. ఇరుకుగా ఉన్న నూతిలో పడడంతో సుమారు రెండు గంటలకుపైగా అప్పన్నెద్దు నరకయాతన అనుభవించింది. అటుగా వెళుతున్న ఒక వ్యక్తి చూసి గ్రామస్థులకు సమాచారం ఇచ్చాడు. హుటాహుటిన స్థానికులు, యువకులు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకుని చాలాసేపు తాళ్లతో బయటకులాగేందుకు సుమారు గంటపాటు విశ్వ ప్రయత్నం చేసారు. అయితే అప్పన్నెద్దు నూతిలో ఇరుక్కుపోయి ఎంతకీ రాకపోవడంతో స్థానిక కాంట్రాక్టరు మంథా కృష్ణమూర్తి (నాని) జెసిబిని తీసుకువచ్చి నూతికి సమాంతరంగా తవ్వారు. తరువాత నూతివరను పగులగొట్టి అప్పనెద్దును జాగ్రత్తగా బయటకు లాగారు. మానవత్వంతో అప్పన్నెద్దును బయటకు తీసి కాపాడిన వారందరికీ గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.



# కాకినాడ కలెక్టరేట్ లో ఎన్టీఆర్ కు ఘన నివాళి

**కాకినాడ (మనసులో మాట) మే 28**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మహా నటుడిగా తెలుగు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) జయంతి వేడుక గురువారం కాకినాడ కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, పర్యాటక, సెట్రాజ్ శాఖల అధికారులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా పేద ప్రజల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ఎన్నో మంచి కార్యక్రమాలను చేపట్టిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ అంకిత భావంతో, కృషితో రెవెన్యూ వ్యవస్థలో ఒక పెద్ద విప్లవాత్మక మార్పును తీసుకువచ్చారన్నారు. అప్పటివరకు ఉన్న తాలూకా వ్యవస్థ స్థానంలో మండల వ్యవస్థను ప్రవేశపెట్టి, పరిపాలనలో రెవెన్యూ రంగాన్ని ప్రజలకు మరింత చేరువలోకి తీసుకువచ్చారని ఆయన తెలిపారు. రెవెన్యూ వ్యవస్థలో వినూత్న మార్పులు తీసుకువచ్చిన ఘనత పూర్తిగా ఎన్టీఆర్ గారికే దక్కుతుందన్నారు. అంతేకాకుండా, ఎన్టీఆర్ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో సవాళ్లు, సమస్యలు ఎదురైనప్పటికీ వాటన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొని, ప్రజల కోసం ఎన్నో మంచి పనులు చేశారన్నారు. ఆయన వేసిన ఆనాటి పునాదుల ఫలితంగానే, నేడు మన రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ఆ సంస్కరణల యొక్క ప్రయోజనాలను గురువారం మనం అనుభవిస్తున్నామని జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. ప్రజలందరూ ఎన్టీఆర్ ఆశయాలను లక్ష్యాలను సాధించే దిశగా అడుగులు వేసి మన రాష్ట్రం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. ప్రతి పేద కుటుంబం కూడా పేదరికం నుండి బయట పడాలన్నారు. తలసరి ఆదాయంలో దేశంలోనే ఎక్కడా లేని విధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంబర్ వన్ స్థానంలో నిలవాలి అంటే ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఇందుకు అందరూ కృషి చేయాలన్నారు. స్వర్ణాంధ్ర సాధన కోసం ఏవైతే లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేస్తున్నామో వాటిని పూర్తిగా అర్థం చేసుకుని ప్రతి సంవత్సరం 15 శాతం అభివృద్ధి రేటును సాధించేలా అధికారులు, సిబ్బంది అందరూ కూడా అంకితభావంతో పని చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప నాయకుడని కొనియాడారు. వెండితెరపై నటుడిగా, దర్శకుడిగా తిరుగులేని ప్రస్థానాన్ని సాగించి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా కోట్లాది మంది హృదయాలను గెలుచుకున్నారని గుర్తుచేశారు. పురాణ పాత్రల్లో శ్రీకృష్ణుడు, శ్రీరాముడు, కర్ణుడు వంటి పాత్రలకు ఆయన ప్రాణప్రతిష్ఠ చేశారని, చలనచిత్ర రంగానికి ఆయన చేసిన సేవలకు గాను పద్మశ్రీ పురస్కారం, జాతీయ చలనచిత్ర అవార్డులు వరించాయని జేసీ పేర్కొన్నారు. రాజకీయాల్లోనూ ఎన్టీఆర్ సరికొత్త చరిత్ర సృష్టించారని జేసీ తెలిపారు. 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి, అత్యంత స్వల్ప కాలంలోనే అధికారంలోకి వచ్చి నాలుగు పర్యాయాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలు అందించారని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం మంచి పరిపాలన దక్షితతో పని చేశారని జేసీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి జెడ్పీ సీఈవో లక్ష్మణ రావు పెద్దాపురం ఇన్చార్జి ఆర్డీవో ఎన్. శ్రీధర్ సెట్రాజ్ సీఈవో కాశీవిశ్వేస్వర రావు అసిస్టెంట్ టూరిజం అధికారి వి.త్రిమూర్తులు జెడ్పీ ఏవో ఎం.బజ్జిబాబు కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# జూన్ 20న రామవరంలో మహా వీరుల విగ్రహాలు ఆవిష్కరణ

- **బహిరంగ సభ ప్రదర్శనను జయప్రదం చేయండి**
- **ప్రజా సంఘాల పిలుపు**

**జగ్గంపేట (మనసులో మాట) మే 26**



జూన్ 20 వ తేదీన జగ్గంపేట మండలం రామవరం గ్రామం రంగవల్లి నగర్ లో స్వాతంత్ర్య సమర యోధుడు విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు, షహిద్ భగత్ సింగ్ మరియు విప్లవ యోధురాలు కామ్రేడ్ రంగవల్లి అక్కల విగ్రహాల ఆవిష్కరణ, సభ మరియు ప్రదర్శనను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం నాడు రంగవల్లి నగర్ లో కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది .ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి,బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దాస్య సుంకాల నుండి ప్రజలను విముక్తి చేయాలని పోరాడి, దోపిడీ, పీడన, వివక్షత, అసమానతలు లేని సమ సమాజం కోసం అతి చిన్న వయసులోనే విప్లవ బాట పట్టి భారత ప్రజలను స్వతంత్ర పోరాటానికి పురికొల్పి పోరాటంలో తమ ప్రాణాలను అర్పించిన మన్యం వీరుడు,అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు, మరియు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని వ్యతిరేకించి, ఇంక్విలాబ్ జిందాబాద్సామ్రాజ్యవాదం నశించాలి అంటూ దిక్కులు పిక్కటిల్లేల నినదించి, క్షమాభిక్షను వ్యతిరేకించి,తన మరణం ద్వారా భారత ప్రజలలో విప్లవం రగిలించాలని ఉరి కొయ్యను ముద్దాడి ప్రాణాలర్పించిన విప్లవ వీరుడు షహిద్ భగత్ సింగ్, మరియు బూటకపు స్వాతంత్రం అనంతరం భూమి, భుక్తి,విముక్తి పోరాటాలలో రాజ్యం తుపాకీ గుళ్ళకు బలై అసువులు బాసిన సిపిఐ (ఎంఎల్) జనశక్తి నాయకులు రంగవల్లి అక్కల విగ్రహాలను ఏపీ ఆర్సిఎస్,ఏఐఎఫ్టీయు, పి డి యస్యు {విజృంభణ}, పిఓడబ్ల్యూ (స్త్రీ విముక్తి) ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రం జగ్గంపేట శివారు రామవరం పంచాయతీ పరిధిలో పార్టీ పోరాడి సాధించిన రంగవల్లి నగర్ లో ఆవిష్కరించడం జరుగుతుందని,ఈ సభకు ప్రదర్శనకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, రైతులు,కార్మికులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్, పిడిఎస్యు విజృంభణ రాష్ట్ర కన్వీనర్ కే సతీష్, పిఓడబ్ల్యూ స్త్రీ విముక్తి నాయకురాలు కొండేపూడి మంగయమ్మ, రంగవల్లి నగర్ నాయకులు డాన్ శ్రీను, సోమరాజు, శ్రావణి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా పరిషత్తులో ఎన్టీఆర్ కు నివాళి

**కాకినాడ (మనసులో మాట) మే 28**

మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 103 వ జయంతి సందర్భంగా గురువారం జిల్లా ప్రజా పరిషత్ మీటింగ్ హాలు లో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్యకార్యనిర్వహణాధికారి పాల్గొని పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ మహనీయుని గురించి(మాజీ ముఖ్యమంత్రి ని ) మన తెలుగు జాతి ప్రఖ్యాతను ప్రపంచ నలుమూలలు విస్తరించి తెలుగువాడి ఉన్నతి కొరకు ఏంతో కృషిచేసారని అన్నారు. అదే విధముగా మద్రాసులో ఉన్న ఫిల్మ్ చాంబర్ ను హైదరాబాదుకు తీసుకు రావడము లోను కృషి చేసారని చెప్పారు. హైదరాబాదులో ఇది వరలో ఎక్కడా తెలుగు అనే పదము కనపడని రోజులల్లో ముఖ్యమంత్రి అయిన కొన్ని రోజులలోనే అన్ని లేఖలు, ఫ్లక్సీ బోర్డుల యందు తెలుగు అక్షరములు కచ్చితముగా ఉండే విధముగా తీసుకు వచ్చిన ఘనత ఆయన దేనని కొనియాడినారు. ఈ కార్యక్రమములో ముఖ్య కార్య నిర్వహణాధికారి, పరిపాలనాధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## బోట్ క్లబ్ ఉద్యానవనంలో ఎన్టీఆర్ జయంతి



**కాకినాడ (మనసులో మాట) మే 28**

స్థానిక బోట్ క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వాకర్స్ సంఘ అధ్యక్షుడు అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ తెలుగు నాట రాజకీయాలలో కొత్త ఒరవడిని, సంస్కృతిని సృష్టించిన నేత ఎన్టీ రామారావు అని అన్నారు. కిలో రెండు రూపాయలు బియ్యం,జనతా వస్త్రాలు పథకం, శాశ్వత గృహ నిర్మాణ పథకం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ఆయన అమలు చేశారని అన్నారు. పరిపాలనను ప్రజల వద్దకే అందించాలన్న భావంతో సమితులను రద్దు చేసి మండల వ్యవస్థను ఎన్టీ రామారావు తీసుకు వచ్చారని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకులు వి ప్రభాకర్ రావు, డి రత్నకుమారి, ఎస్ ఎస్ వి ఎస్ నాగలక్ష్మి, కందుల లక్ష్మి ప్రభృతులు ఎన్టీ రామారావు గీతాలను ఆలపించి ప్రేక్షకులను అలరించారు. ఈ సందర్భంగా వాకర్స్ సంఘ సభ్యులు ఎన్టీఆర్ వీరాభిమాని తురగా సూర్యారావు లు , వి. ప్రభాకర్ రావు తదితర గాయకులను ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ నాయుడు చింతపల్లి సుబ్బారావు సూర్యనారాయణ రామారావు సత్యమూర్తి బుద్ధరాజు సత్యనారాయణ రాజు శ్రీ రామరాజు రామ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు

## వర్గీకరణతో నష్టపోయిన మాలలు మరో ఉద్యమానికి సిద్ధం కావాలి

- **బొంతు మణిరాజు పిలుపు***




**రాజోలు మే 28, మనసులో-మాట:**

ఎస్సీ వర్గీకరణతో నష్టపోయిన మాలలకు న్యాయం జరగాలంటే మాలలందరూ మరో ఉద్యమానికి సిద్ధం కావాలని రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి, మామిడికుదురు మండలాల మాలల న్యాయ పోరాట సమితి గౌరవ అధ్యక్షుడు జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు బొంతు మణిరాజు పిలుపునిచ్చారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురులో బొంతు మణిరాజు గురువారం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వల్ల రాష్ట్ర వ్యాప్తంగానున్న మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టినట్లు జిల్లాల వారిగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనగణన తర్వాత జిల్లాల వారిగా వర్గీకరణ చేస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే జనగణన ముగిసిన వెంటనే జిల్లాల వారిగా వర్గీకరణ చేపట్టాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మాలలు సంఖ్య అధికంగా ఉందనే విషయాన్ని రాష్ట్ర మంత్రి మండలి తెలుసుకోవాలన్నారు. జనాభా ప్రకారం జిల్లాల వారిగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలనే అంశాన్ని తుంగలోకి తొక్కడనికే ఎస్సీ క్రైస్తవులకు ఎస్సీ హోదా అనే అంశాన్ని తెరపైకి తెచ్చారనే విషయాన్ని రాష్ట్ర వ్యాప్తగానున్న మాలలు గమనించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఏలేశ్వరం లో రెండవ రోజు మహానాడు వర్చువల్ క్లస్టర్ సమావేశాలు

- **తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్. టీ. ఆర్ జయంతి సందర్భంగా కేకు కట్ చేసి సంబరాలు**

**ఏలేశ్వరం (మనసులో మాట) మే 28**




కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం లో స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సూచనల తో ఎన్ కన్వెన్షన్ లో కల్యాణ మండపం నందు 2 వ రోజు మహానాడు 2026 వేడుకలు రూరల్ మండల టీడీపీ శ్రేణులతో గురువారం ఘనంగా నిర్వహించారు. క్లస్టర్ ఇన్చార్జ్ ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి, మండల పార్టీ అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు, క్లస్టర్ 2 ఇంచార్జ్ దనేకుల భద్రరావు,పార్టీ శ్రేణులతో ముందుగా తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా కేకు కట్ చేసి సంబరాలు జరుపు కున్నారు.వర్చువల్ మహానాడు రెండోవ రోజు లో భాగంగా క్లస్టర్ కన్వీనర్లు కోకన్వీనర్లు ఆధ్వర్యంలో వర్చువల్ క్లస్టర్ సమావేశాలలో భారీ సంఖ్యలో పాల్గొని వీక్షించారు.తెలుగు దేశం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ గతంలో మహానాడు అంటే ఒక వేదికగా జరిగేదని, నేడు వర్చువల్ విధానంలో రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ శ్రేణులంతా ఈ మహానాడు లో పాల్గొనే విధంగా చేపట్టడం ఒక గొప్ప విషయమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేష్,ఎమ్మెల్యే సత్యప్రభ నాయకత్వం లో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పనిచేస్తున్నారని అన్నారు. ఆహ్లాదకర వాతావరణం లో ఈ డిజిటల్ మహానాడు నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో, దనేకుల భద్రరావు, బస్వా ప్రసాద్, పసలు సూరిబాబు, చిక్కాల లక్ష్మణరావు, మైరాల కనకారావు, జిగటాపు సూరిబాబు, పెటకోట శ్రీధర్, బుద్ధ ఈశ్వరరావు, కోరుకొండ నూకరాజు, పలివెల శ్రీనివాస్, అవసరాల సూర్య ప్రకాశరావు,నూతి బాబులు, నూకతాటి ఈశ్వరుదు, తదితరులు పాల్గొన్నారు

# రఘురామకృష్ణంరాజును డిప్యూటీ స్పీకర్ పదవి నుండి తొలగించాలి

- **దళిత సంఘాల డిమాండు**
- **ఆకివీడు ఘటనపై పిఠాపురంలో దళిత నేతల నిరసన**
- **అరెస్టయిన 50 మందిని విడుదల చేయాలని డిమాండు**

**పిఠాపురం, (మనసులో మాట )మే 28:**



పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గం ఆకివీడు గ్రామంలో దళితుల కులదేవత అయిన గొంతెమ్మ గుడిని కాదని, అక్కడ బలవంతంగా రామాలయం నిర్మాణం చేపడతామనడం దుర్మార్గమని దళిత సంఘాల నాయకులు మండిపడ్డారు. ఆకివీడు వివాదంలో దళితులపై అణచివేత చర్యలకు పూనుకుంటున్న అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు తీరును మార్చుకోవాలని డిమాండు చేస్తూ గురువారం స్థానిక కచ్చేరి సెంటర్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు. రఘురామకృష్ణంరాజు మాటతీరు, ప్రవర్తన చూస్తుంటే మానసిక రోగిలా ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ తీసుకుని ఆయనకు తగిన వైద్యం చేయించాలని ఎద్దేవా చేశారు.రాజ్యాంగబద్ధమైన డిప్యూటీ స్పీకర్ పదవిలో ఉండి మతపరమైన వివాదాల్లో తలదూర్చడం ఆ పదవికే కళంకం తెస్తోందని, రఘురామకృష్ణంరాజును వెంటనే ఆ పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. దళితులపై ఇంత అరాచకం జరుగుతున్నా, 50 మందిని అరెస్ట్ చేసినా హోంమంత్రి వంగలపూడి అనిత చోద్యం చూడటం సరికాదన్నారు. తక్షణమే ఆకివీడు అరాచకాలకు స్వస్తి పలకాలని, అరెస్టయిన 50 మంది దళితులను వెంటనే విడుదల చేయాలని స్పష్టం చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖండవల్లి సుబ్బారావు, రాజాల నాగేశ్వరరావు, ఖండవల్లి మారేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహానాడులో పాల్గొన్న ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ

**రౌతులపూడి, (మనసులో మాట) మే 28:**



మండలంలోని ములగపూడి లచ్చిరెడ్డిపాలెం లో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డిపాలెంలో మహానాడులో కోలాటం ఏర్పాటు చేయగా వాళ్లతో కలిసి ఆమె కోలాటం ఆడారు. మహానాడుకు వచ్చే కార్యకర్తలకు అద్భుతమైన ఏర్పాట్లు నిర్వహించిన సత్రం చైర్మన్ చంద్రమౌళిని ఆమె అభినందించారు. అనంతరం మహానాడులో ఏర్పాటు చేసిన విందులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఈ మహానాడు నిర్వహించడం అభినందించదగ్గ విషయమని ఏర్పాట్లు చాలా బాగా చేశారని నిర్వాహకులను ఆమె పొగడారు. ఈ కార్యక్రమంలోక్లస్టర్ ఇంచార్జిలు ఇట్టంశెట్టి భాస్కరబాబు, సింహాద్రి పెద్దబాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తమరాల సత్యనారాయణ, లెక్కల రాము, రాష్ట్ర బీసీ సెల్ డైరెక్టర్ పైల సాంబశివరావు, మండల యువ నాయకుడు ఇ. అశోక్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో ఎన్టీఆర్103 వ జయంతి వేడుకలు

**గోకవరం (మనసులో మాట), మే 28 :**

దివంగత మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, తెలుగు ప్రజల ఆరాధ్య నాయకుడు, సినీ దిగ్గజం నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి సీనియర్ నాయకుడు దిండి వెంకటేశ్వరరావు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారని టిడిపి కూటమి మహిళ నాయకురాలు చల్లా రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## ఎమ్మెల్యే నెహ్రూ పిఏ ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నారాలోకేష్

**జగ్గంపేట (మనసులో మాట) మే 28**



మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న మహానాడు వేడుకల్లో జగ్గంపేట ఎమ్మెల్యే , టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ వ్యక్తిగత కార్యదర్శి పిఏ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి, యువనేత నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నారా లోకేష్ తో మాట్లాడిన ప్రసాద్, "మహనీయుడు ఎన్టీఆర్ పుట్టినరోజు అయిన మే 28 నా పుట్టినరోజు. గత 35 సంవత్సరాలుగా మహానాడు వేదికగానే నా పుట్టినరోజు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది" అని అన్నారు. లోకేష్ స్పందిస్తూ ప్రసాద్ ను పార్టీలో చాలా సీనియర్ అంటూ అభినందించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందించారు.ఈ సందర్భంగా నారా లోకేష్ కు పిఏ ప్రసాద్ ధన్యవాదాలు తెలియజేశారు

## మహానాడు వేదికగా జగ్గంపేట అభివృద్ధికి సీఎం చంద్రబాబుకు వినతి

- **మహానాడు విజయవంతం కావడంతో నెహ్రూకు నారా లోకేష్ ఆత్మీయ ఆలింగనం**

**జగ్గంపేట (మనసులో మాట) మే 28**



తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మహానాడు వేదికగా జగ్గంపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిని కోరుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వినతి పత్రం అందజేశారు.నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులు, రహదారుల విస్తరణ, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యావైద్య రంగాల అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలను వినతి పత్రంలో ప్రస్తావించారు. జగ్గంపేట ప్రజల చిరకాల ఆకాంక్షలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని హామీ పొందినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా, అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వర్చువల్ మహానాడును విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా యువనేత, పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌ను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని అభినందించారు.సాంకేతికతను వినియోగించి లక్షలాది కార్యకర్తలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి మహానాడును విజయవంతం చేయడం లోకేష్ దార్శనికతకు నిదర్శనమని కొనియాడారు. పార్టీ బలోపేతానికి, కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపేందుకు వర్చువల్ మహానాడు ఎంతగానో దోహదపడిందని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో 12 కస్టర్లలో పండగ వాతావరణం లో నిర్వహించిన డిజిటల్ మహానాడు విజయవంతం కావడంతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ను క్లస్టర్ ఇన్చార్జిలను టిడిపి నాయకులను కార్యకర్తలను అభిమానులను ఈ సందర్భంగా అభినందించారు.

# తెలుగువారి ఆరాధ్య దైవం ఎన్టీఆర్

- **ఘనంగా టీడీపీ 44వ మహానాడు**
- **విప్లవాత్మక నిర్ణయాల సారథి**
- **ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి**
- **నులుకుర్తి కార్యకర్తలకు పిలుపు**

**కాకినాడ (మనసులో మాట) మే 28**



తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు కాకినాడ రూరల్ నియోజకవర్గంలో గురువారం మిన్నంటాయి. తెలుగుదేశం పార్టీ 44వ మహానాడులో భాగంగా నియోజక వర్గంలోని ఏడు క్లస్టర్లలో పార్టీ శ్రేణులు ఎంతో ఉత్సాహంగా, డిజిటల్ విధానంలో కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహనీయుడని కొనియాడారు. 1923, మే 28న నిమ్మకూరులో జన్మించిన ఎన్టీఆర్, వెండితెరపై రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రలకు ప్రాణం పోసి తెలుగువారి ఆరాధ్య దైవంగా మారారని ఆయన గుర్తు చేశారు. సుమారు 303 చిత్రాలలో విభిన్న పాత్రలు పోషించడమే కాకుండా, నిర్మాతగా, దర్శకుడిగా తెలుగు సినీ రంగానికి ఆయన అందించిన సేవలు అపారమని పేర్కొన్నారు. కేవలం 33 ఏళ్ల సినీ ప్రస్థానమే కాకుండా, 13 ఏళ్ల రాజకీయ జీవితంలోనూ ఆయన ఒక ధృవతారగా వెలిగారని వివరించారు. పార్టీని స్థాపించిన తొమ్మిది నెలలకే అధికారాన్ని చేపట్టిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని, తెలుగు భాషకు, జాతికి దేశవ్యాప్త గుర్తింపు తెచ్చిన నాయకుడని కీర్తించారు. మహానాడు సందర్భంగా స్థానిక కార్యకర్తలు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పార్టీ జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, ఆయన ప్రవేశపెట్టిన విప్లవాత్మక సంక్షేమ పథకాలను నాయకులు గుర్తు చేశారు. స్త్రీలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించడం, బలహీన వర్గాలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అందించడం, పేదలకు శాశ్వత గృహాలు నిర్మించి ఇవ్వడం ద్వారా ఆయన నిరుపేదల పాలిట దేవుడిగా నిలిచారని తెలిపారు. పార్టీకి అసలైన బలం కార్యకర్తలేనని, ఎన్టీఆర్ చూపిన బాటలోనే పయనిస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని నులుకుర్తి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి ఆంజనేయులు కర్రి వెంకటరాజు తాతపూడి రామకృష్ణ మిరపల సూర్యప్రకాష్ గండి వెంకటేశ్వరరావు మద్దూరి స్వామి పట్టాభి గుల్లిపల్లి శ్రీనివాస్ మాసుమేను గంగయ్య పితాని అప్పన్న, గీసాల శ్రీను కొండ వినాయక్ టేకుమూడి శ్రీను సీతయ్య దొర కర్రి శ్రీను హరి శ్రీరాములు మాతా లక్ష్మణ్ పిల్లి రామకృష్ణ బాదం వరలక్ష్మీ బొబ్బిలి గోవిందు జక్కి అప్పన్న చల్లపల్లి గణపతి బాబుతో పాటు పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే నల్లమిల్లి

- **రామవరంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి**

**అనపర్తి (మనసులో మాట), మే 28:**



అనపర్తి నియోజకవర్గం రామవరంలో నట సార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రుల అభిమాన నాయకుడు, ఆంధ్రుల అభిమాన నటుడు, ఆంధ్రుల ఆత్మ విశ్వాసానికి ప్రతీక, తెలుగువారి తేజం నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఈ రోజు తెలుగు వాళ్ళందరూ ఒక పండగలాగా జరుపుకోవడం విశేషం అన్నారు. తెలుగు వారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా అప్పటికే సినిమా రంగంలో ఒక ధృవ తారగా వెలుగొందుతున్న ఎన్టీఆర్ రాజకీయ అరంగేట్రం చేయటం.. తొమ్మిది నెలల వ్యవధిలోనే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారం చేపట్టి సంక్షేమానికి ఆద్యుడిగా నిలిచారన్నారు. ఆనాడు మహిళలకు ప్రాముఖ్యత ఇవ్వడం, స్థానిక సంస్థల ఎన్నికల్లో గాని, ఆస్తి హక్కులో సమాన వాటా కల్పించి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడిన భారత దేశంలో మొట్ట మొదటి నాయకుడు నందమూరి తారక రామారావు అన్నారు. అటువంటి మహానుభావుడి జయంతి సందర్భంగా మనమడు మంత్రి నారా లోకేష్ కూడా అదే బాటలో ప్రయాణించటం చాలా సంతోషదాయకం అని కొనియాడారు. చట్ట సభల్లో తెలుగుదేశం పార్టీ తరపున 33 శాతం మహిళలకు సీట్లు కేటాయిస్తామని నిన్న ప్రకటించడం అనేది చాలా ఆనందాయక విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం పరిధిలోని కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనాభా గణనలో ఇంటి వివరాల నమోదు తప్పనిసరి

- **రేపటితో ఇండ్ల గణన ప్రక్రియ ముగింపు**
- **జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**రాజమహేంద్రవరం (మనసులో మాట ప్రత్యేక ప్రతినిధి), మే 28:**

భారత దేశ జనాభా గణన-2027లో భాగంగా జరుగుతున్న తొలి దశ "ఇండ్ల జాబితా, ఇండ్ల గణన" ప్రక్రియ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మే 30వ తేదీతో ముగియనుందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ప్రతి కుటుంబం తమ ఇంటి వివరాలు జనాభా గణనలో నమోదు అయ్యేలా తప్పని సరిగా సహకరించాలని కలెక్టర్ కోరారు. ఇంకా ఇంటి వివరాలు నమోదు కాకపోయి ఉంటే వెంటనే స్పందించి జనాభా గణన అధికారులకు అవసరమైన సమాచారం అందించాలని సూచించారు.

జనాభా గణనలో సేకరించే సమాచారం మొత్తం "జనాభా గణన చట్టం-1948" ప్రకారం పూర్తిగా గోప్యంగా, సురక్షితంగా ఉంచబడుతుందని తెలిపారు. ప్రజలు ఎలాంటి సందేహాలు లేకుండా అధికారులకు సహకరించాలని కోరారు.

ఒక వేళ ఇప్పటి వరకు జనాభా గణన అధికారి ఇంటికి రాకపోయి ఉంటే వెంటనే టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ 1855కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. అందుబాటులో ఉండి జనాభా గణన విజయవంతానికి ప్రజలు సహకరించాలని కలెక్టర్ కీర్తి చేకూరి విజ్ఞప్తి చేశారు.